
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 20, జులై 2024 | 16 పేజీలు

## విద్య, వైద్య రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



2లో...

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

హాలియా, ప్రభాతవార్త, జులై 19: విద్య, వైద్య రంగాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం హాలియాలోని ప్రాథమిక అరోగ్య కేంద్రాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయన ప్రాథమిక అరోగ్య కేంద్రం సీనియర్ అసిస్టెంట్ ఎస్.సురేందర్‌ను సస్పెండ్ చేశారు.

## మాఫీకు తప్పని సవా లక్ష

# కొర్రీలు

**రేషన్‌కార్డులు ప్రమాణికం**

**సగానికి పడిపోయిన లబ్ధిదారుల సంఖ్య**

**సంబురాలు సరే .. స్పష్టత ఏది ...?**

2 లో..

భువనగిరి, ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే రుణమాఫీ పథకంలో క్షేత్రస్థాయిలో సవాలక్ష కొర్రీలు ఎదురవుతున్నాయి. డిశంబర్ 12, 2018 నుంచి డిశంబర్ 9, 2023 మధ్యకాలంలో రూ.2లక్షల రుణాలలోపు పంట రుణాలను పొందిన ప్రతి కుటుంబరుణాన్ని మాఫీ చేస్తున్నట్లు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. కుటుంబంగా లెక్కించే అధికార యంత్రాంగం కేవలం రేషన్‌కార్డునే ప్రమాణికంగా తీసుకున్నట్లు తెలుస్తుంది. వాస్తవంగా గత పదేండ్లుగా నూతన రేషన్‌కార్డులకు పాలకులు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వకపోవడంతో గత 20 యేండ్ల క్రితం కుటుంబాల నుంచి విడిపోయి కొడుకులు వేరు కుటుంబాలుగా జీవనం గడిపిస్తున్నా నేటికి అనేకమందికి రేషన్‌కార్డులు అందిన దాఖలాలు లేవు.





2 లో..

## ఆన్ లైన్ గేమ్స్ ఊబిలో

# యువత

**- ఆర్థికంగా నష్టపోతున్న వైనం - అవగాహన కల్పిస్తున్న పోలీస్ శాఖ**

ప్రభాతవార్త, సూర్యాపేట: ఆధునిక రంగంలో సాంకేతిక పరిజ్ఞానము రోజురోజుకు పెరుగుతుంది. సాంకేతిక రంగంలో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుడుతున్నారు. గత దశాబ్ద కాలంలో దేశం సాంకేతిక రంగంలో దూసుకుపోతుంది. ముందు ముందు సాంకేతిక రంగం మరింత అభివృద్ధిలో దూసుకుపోనుంది. ముఖ్యంగా యువత పై దేశ అభివృద్ధి, భవిష్యత్తు ఆధారపడి ఉంది. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో యువత పెడమార్గాలను అనుసరిస్తున్నారు. సాంకేతికతను మంచి మార్గంలో ఉపయోగించుకోకపోవడంతో నష్టపోతున్నారు.

## అధికారులు పారదర్శకంగా పని చేయాలి



2లో...

**ఇరిగేషన్ అధికారులు, లిఫ్ట్, కాలువలు, లైనింగ్ పనులు పూర్తి చేయాలి**

**మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య పనులకు ప్రాముఖ్యత ఇవ్వాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 19 ప్రభాతవార్త: ముందుగా ఎన్ఎస్‌పి కెనాల్, మునగాల రెగ్యులేటర్, ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పనులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం హుజూర్‌నగర్‌లో నీటిపారుదల, పురపాలక, రెవిన్యూ శాఖల అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శు క్రవారం కలెక్టర్ విస్తృత పర్యటనలో భాగంగా హుజూర్‌నగర్ ఎంపిడివో కార్యాలయంలో నీటిపారుదల, పురపాలక, రెవిన్యూ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## సంక్షేమ అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములు చేయాలి

**- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

భువనగిరి ప్రభాతవార్త: అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుతో కలిసి కలెక్టరేటు సమావేశ మందిరంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.

2 లో..



# విద్య, వైద్య రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

మొదటి పేజీ తరువాయి...

అనంతరం అరోగ్యం కేంద్రంలోని హాజరు రిజిస్టర్, ఇతర రిజిస్టర్లు, వార్డు, ల్యాబ్ తదితరాలను పరిశీలించి వైద్యాధికారులు, ఉప అరోగ్య కేంద్రాల ఇన్‌చార్జ్‌లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. వర్షాకాలం ప్రారంభమైనందున గ్రామ ప్రాంతాలలో సీజన్ వ్యాధులు వచ్చేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీక్రరించాలన్నారు. పారిశుధ్యం, తాటునీటిపై ప్రజలకు అవగాహన కల్పించి, ఎవరైనా వ్యాధులకు గురైనట్లైయితే తక్షనమే వైద్య సేవలందించేలా ఉండాలని అదేశించారు. గ్రామ స్థాయిలో మంచి వైద్యం అందించినట్లైయితే ప్రజల మనుసుల్లో చిరస్థాయిగా ఉండిపోతారన్నారు. అవ, ఏఎన్ఎమ్‌లు గ్రామ స్థాయిలో బాగా పని చేయాలని, ప్రతి గ్రామాన్ని తిరగాలని, అక్కడ శానిటేన్, తాగునీటి పరిస్థితుల గమనించాలన్నారు. అంగన్‌వాడీ ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, ఐరన్ మాత్రలను పరిశీలించాలన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలోని 6, 10 వ తరగతి విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీష్, ఫిజిక్స్ పాఠ్యంశాలను చదివించి అందరికి రెండు జతల యూనిఫాం వచ్చాయా, పాఠ్య పుస్తకాలు ఇచ్చారా అని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మధ్యాహ్న భోజన పథకం షెడ్డును, భోజనాన్ని తనిఖీ చేసి మధ్యాహ్న భోజనం షెడ్‌ను తాగునీరు సరఫరా చేసే కులాయిలవద్దకు మార్చాలని , కొత్త కిచెన్ షెడ్డు కట్టించెందుకు ప్రతిపాదనలు పంపించాలని అదేశించారు. విద్యార్థులందరూ తప్పనిసరిగా యూనిఫాంలో రావాలని, క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని, బాగా చదివి ఉన్నత స్థానాల్లో ఉండాలని, అయన అకాంక్షించారు. కార్యక్రమంలో ప్రాథమిక అరోగ్య కేంద్రం డాక్టర్ రామక్క, జిల్లా పరిషథ్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్‌న్జ హెడ్ మాస్టర్ శైలజ, ఎంపీడీవో సుజాత, పీడీ వెంకటర్‌రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మాఫీకు తప్పని సవా లక్ష కొర్రీలు

మొదటి పేజీ తరువాయి...

గురువారం సాయంత్రం విడుదలైన రుణమాఫీ నిధులు కేవలం రేషన్‌కార్డులనే ప్రమాణికంగా తీసుకుని ఒక రూ.లక్షలోపు రుణాలు కలిగిన కుటుంబాల జాబితాలను సిద్ధం చేసినట్లు అధికార యంత్రాంగం పేర్కొంటుండడంగా రేషన్‌కార్డులు ఏ ఒక్క లబ్దిదారుడికి రూ.లక్ష లోపు రుణం పొందిన రైతులకు మాఫీ జాబితాలో చోటు దక్కలేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వాస్తవంగా గత ప్రభుత్వం రూ.లక్ష లోపు పంట రుణాలు పొందిన రైతులకు మాఫీ చేసేందుకు శ్రీకారం చుట్టింది. యాదాద్రి భువనగిరి జిల్లా రూ.1,18,036 మంది రైతులకు సుమారుగా 942.14కోట్ల రుణాలు రుణమాఫీ జరగాల్సి ఉంది. ఇందులో సుమారుగా 300ల పైచిలుకు కోట్ల నిధులను సెప్టెంబర్ 23,2023 లోపు రైతుల హక్కు ఖాతాలో జమ చేసినట్లు సమాచారం. కాగా ... 2018 నుంచి 2023 మధ్యకాలంలో జిల్లాలో 17 బ్యాంకుల పరిధిలో 1,18,036 మంది రైతులు రుణాలు పొందితే అందులో అత్యధికంగా 34,959 మంది రైతులకు సుమారుగా 297.47 కోట్ల రుణాలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 31,464 మంది రైతులకు రూ.247.74 కోట్లను నాగార్జున గ్రామీణ వికాస్ బ్యాంక్, 14,535 మంది రైతులకు గాను రూ.63.14కోట్ల పంట రుణాలను జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆద్వర్యంలో పంట రుణాలను పంపిణీ చేసినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. లోన్ మంజూరైన తరువాత 431 మంది రైతులు చనిపోతే వారికి సంబంధించిన రూ.3.51 కోట్ల నిధులు రుణమాఫీ పథకంలో రైతుల ఖాతాలో జమకు నోచుకోకుండా పోయింది. ఒకే ఆధార్ నెంబర్ 5 సార్లు ఉన్న రైతులు 124 మందికి రూ.89లక్షలు, రైతులు వేరు అయినా ఆధార్ నెంబర్ ఒకే రకంగా ఉండడంతో 5166 మంది రైతులకు గాను రూ.42.36కోట్ల రుణమాఫీ నిధులు గత ప్రభుత్వం మాఫీ చేసిన రుణమాఫీ నిధులు పొందలేకపోయారు. ఇదిలా ఉండగా ... యాదాద్రి జిల్లా పరిధిలో రేషన్‌కార్డులు లేని అనేకమంది రైతులు కిలో రూ.1లక్ష లోపు పంట రుణాలు పొంది ప్రభుత్వం ప్రకటించిన రుణామాఫీ జాబితాలో ఫలితం దక్కకుండా పోయింది. డిశంబర్ 09, 2023 లోపు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పరిధిలోని 20 సహకార సంఘాల ఆద్వర్యంలో 12,975 మంది రైతులకు రుణాలు ఇస్తే మాఫీ కింద 6232 మంది రైతులకు గాను రుణమాఫీ జాబితాలో చోటు దక్కాల్సి ఉంది. ఇందులో సగానికి సగం రైతులకు రుణమాఫీ జాబితాలో చోటు దక్కలేదని పలువురు రైతులు వాపోతున్నారు. ఇదిలా ఉండగా .. వాస్తవంగా రేషన్‌కార్డులు కలిగి ఉన్నప్పటికి రూ.లక్ష లోపు పంట రుణాలు పొంది రుణమాఫీ పథకానికి అర్హత ఉన్నప్పటికి సదరు కుటుంబానికి సంబంధం లేని వ్యక్తుల ఆధార్‌ల నెంబర్లు అనుసంధానం కావడంతో అనేకమంది రైతులు రుణమాఫీ జాబితాలో గల్లంతైన సంఘటనలు జిల్లాలో అనేకం ఉన్నాయి. ప్రభుత్వం ఒక వైపు రేషన్‌కార్డును కుటుంబాలుగా మాత్రమే గుర్తించేందుకు ప్రమాణికంగా తీసుకుంటున్నామని చెపుతున్నప్పటికి క్షేత్రస్థాయిలో మాత్రం రేషన్‌కార్డులు లేని నిరుపేద రైతుకుటుంబాలకు రూ.లక్షలోపు పంట రుణాలు పొందిన రైతులకు ఎందుకు మాఫీ చేయలేరని సంబంధిత అధికారులను పలువురు రైతులు నిలదీస్తే సరైన సమాధానం చెప్పకుండానే చేతులెత్తేస్తున్నారు. కుటుంబాలకు సంబంధం లేని ఆధార్‌కార్డులను రుణమాఫీ జాబితాలో ప్రయోజనం పొందే రైతు కుటుంబాలకు ఎలా అనుసంధానం చేశారని, దానికి బాధ్యులు ఎవరంటూ వ్యవసాయ శాఖ అధికారులను నిలదీస్తే వారి నుంచి సరైన సమాధానం రావడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో రుణమాఫీ పథకంలో బాధిత రైతులు ప్రయోజనం పొందాలంటే కుటుంబంగా దేనిని ప్రమాణికంగా తీసుకుని గుర్తిస్తారో స్పష్టత ఇవ్వడంతో పాటు రేషన్‌కార్డులు లేని రైతు కుటుంబాలకు రుణమాఫీ పథకంలో ఎలా ప్రయోజనం చేకూరుస్తారో మండల స్థాయిలోని వ్యవసాయ శాఖ అధికారులకు జిల్లా స్థాయిలోని అదికార యంత్రాంగం తక్షణమే మార్గదర్శకాలు జారీ చేయకపోతే గ్రామీణ ప్రాంతాలలో బాధిత రైతు కుటుంబాల నుంచి క్షేత్రస్థాయిలోని అధికారులు తీవ్ర విమర్శలను మూటగట్టుకునే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది.

# ఆన్ లైన్ గేమ్స్ ఊబిలో యువత

మొదటి పేజీ తరువాయి...

సాంకేతికతను మంచి మార్గంలో ఉపయోగించుకోకపోవడంతో నష్టపోతున్నారు. నిత్యం యువత మొబైల్ ఫోన్‌లతో ఆన్ లౌన్లట ఉంటున్నారు. స్మార్ట్ ఫోన్ వినియోగము రోజురోజుకు పెరుగుతుంది. ఈ నేపథ్యంలో నేటి యువత ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటు పడి ఆర్థికంగా నష్టపోతున్నారు. కష్టపడకుండా, ఒళ్లు అలవకుండా సంపాదించాలనే ఉద్దేశంతో ఆన్లైన్ గేమ్స్‌కు అలవాటు పడుతున్న సంగతి తెలిసిందే. యువత ఆలోచన ధోరణి సక్రమంగా లేకపోవడంతో విలాసవంతమైన జీవితాలను గడపాలనే ఉద్దేశంతో ఆన్లైన్ గేమ్స్‌కు అలవాటు పడుతూ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ఆన్లైన్ గేమ్స్ యువత ప్రాణాలను సైతం తీస్తుందనడంలో సందేహం లేదు. పలువురు యువకులు గేమ్స్‌కు అలవాటు పడి అప్పులు కూడా తెచ్చుకుంటున్నారు. తప్పని పరిస్థితుల్లో తల్లిదండ్రుల ఖాతాలో నుంచి దొంగచాటుగా డబ్బులు తీసుకొని అప్పులు చెల్లిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా యువత ఆన్లైన్ గేమ్స్‌కు బానిసలు అవుతున్న సంఘటనలు ఉన్నాయి. టెలిఫోన్ కంపెనీలు అన్ లిమిటెడ్ డాటా ఇస్తుండడంతో యువకులు నిత్యం మొబైల్ ఫోన్‌లో ఆన్లైన్‌లో ఉంటున్నారు. క్యాసినో, రమ్మీ తదితర ఆన్‌లైన్ గేమ్స్‌ను ఆడుతూ వేలరూపాయల్లో నష్టపోతున్నారు. ఈ గేమ్స్‌కు అలవాటు పడుతున్న యువత కొందరి మానసిక స్థితి కూడా అంత మంచిగా లేదు. లాభాల ఆశలు చూపడంతో యువత గేమ్స్‌కు ఆకర్షితులు అవుతున్నారు. ఆ తర్వాత డబ్బులు పోగొట్టుకుంటున్నారు. సూర్యాపేట జిల్లాలోని నేరేడుచర్ల, సూర్యాపేట తదితర ప్రాంతాల్లో ఆన్లైన్‌లో ఆటలాడే పలు యువకులు డబ్బులు పోగొట్టుకుంటున్నారు. సూర్యాపేట జిల్లాలోని నేరేడుచర్ల, సూర్యాపేట తదిరత ప్రాంతాలోలన ఆన్లైన్‌లో ఆటలాడే పలు యువకులు డబ్బులు పోగొట్టుకున్న సంఘటనలు చోటు చేసుకున్నాయి. పోలీసులకు చెప్తే కుటుంబాల పరువు పోతుందేమోనని వెనకడుగు వేస్తున్నారు. ఎవరికి చెప్పుకోలేక యువకుల తల్లిదండ్రులు లోలోపల మదన పడుతున్నారు. తమ పిల్లల భవిష్యత్తు మంచిగా ఉండాలని ఆశించారే తప్ప ఆన్ లైన్ గేమ్స్ అలవాటపడి ఆర్థికంగా నష్టపోవడంతో పాటు భవిష్యత్తును దెబ్బ తీసుకుంటారని ఏ తల్లిదండ్రులు ఊహించరు. కానీ అందుకు భిన్నంగా పరిస్థితులు నెలకొనడంతో తల్లిదండ్రులకు పాలు పో నీ పరిస్థితి నెలకొంది. జరుగుతున్న పరిస్థితులను చూసి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పరిస్థితులను గమనిస్తున్న పోలీస్ శాఖ యువత నష్టపోకుండా ఉండే విధంగా అవగాహన కార్యక్రమాలను గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు నిర్వహిస్తున్నారు. యువతను చైతన్య పరుస్తున్నారు. ఆన్ లైన్ గేమ్స్‌తో జరిగే నష్టాలను వివరిస్తున్నారు. పోలీసు కళాబృందం సభ్యులు కూడా ఆట పాటల రూపంలో యువతను చైతన్య పరుస్తున్నారు. ఆన్‌లైన్ గేమ్స్‌తో పాటు సైబర్ నేరాలపై కూడా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఆన్‌లైన్ గేమ్స్‌తో జరిగే నష్టాలను తెలియజేస్తున్నారు. విద్యాసంస్థల్లో కూడా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఉన్నత పాఠశాలల్లో చదివే విద్యార్థులు కూడా మొబైల్స్ ఆపరేటింగ్‌పై పూర్తిగా అవగాహన ఉండడంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, ఆన్‌లైన్ గేమ్‌లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులను చైతన్య పరుస్తున్నారు.

## గ్రామీణ ప్రజలకు శ్రద్ధగా ఉచిత వైద్యం అందించాలి



\- జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్

**మేళ్లచెరువు జూలై 19 ప్రభాతవార్త:** మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల ప్రాథమిక ఆరోగ్యకేంద్రమును శుక్రవారం జిల్లా కలెక్టర్ తేజస నందాలాల్ పవార్ అకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామీణ ప్రజలకు శ్రద్ధగా ఉచిత వైద్యం, ఉచిత మందులు అందించాలని అన్నారు. ఆరోగ్యకేంద్రంలో గల మందులను, రికార్డులను, ల్యాబ్‌లను, హాస్పటల్ ఆవరణను పరిశీలించారు. హాస్పటల్ ఆవరణ మొత్తాన్ని శుభ్రం చేయించి వెంటనే మొక్కలు నాటాలని ఆదేశించారు. ప్రతి నిత్యం రోగులకు అందిస్తున్న సేవలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రతకు, వన మహోత్సవ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమాల్లో హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దా ర్ జ్యోతి, మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్‌తోపాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులు పారదర్శకంగా పని చేయాలి

మొదటి పేజీ తరువాయి...



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగష్టు నెల చివరికల్లా ఎన్ఎస్‌పి కెనాల్, లైనింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ప్రతిపాదించిన 4 లిఫ్ట్ ఇరిగేషన్ పనుల యొక్క మ్యాప్‌లను పరిశీలించారు. రెండు నియోజకవర్గాలలో నీటిపారుదలశాఖ పరిధిలో జరుగుతున్న పనులను, వాటి పురోగతిని సంబంధితఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఇంజనీరింగ్ అధికారులు లిఫ్ట్, కాలువ, లైనింగ్ పనులను సకాలంలో పూర్తి చేసి ఆయకట్టుకు నీరు అందించేలా కృషి చేయాలని తెలిపారు. భూసమస్యల పరిష్కరానికి రెవిన్యూ అధికారులు చొరవ చూపాలని తెలిపారు. పురపాలక సంఘం పరిధిలో విష జ్వరాలు ప్రబలుతున్నందునఅధికారులు అప్రమత్తంగా ఉండి పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. మున్సిపాల్టీలలో టాక్స్ కనెక్షన్ వేగం చేయాలని షాపుల పరిధిని పెంచాలని కలెక్టర్ సూచించారు. టి యు ఎఫ్ ఐ డి సి వి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం హుజూర్‌నగర్ ఎంపిడివో కార్యాలయంలో ప్రజా పాలన దరఖాస్తుల వివరాలను పరిశీలించి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికపుడు ఆన్‌లైన్ చేయాలని సిబ్బందికి సూచించారు. అంతకు ముందు హుజూర్‌నగర్ ఆర్డీవో కార్యాలయాన్ని సందర్శించి సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, ఇరిగేషన్ ఏఈ నర్సింహారావు, తహసిల్దార్ నాగార్జునరెడ్డి, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి, ఇంఛార్జ్ ఎంపిడివో గిరిధర్, డిఈలు రవికాంత్, భిక్షం, రఘుస్వామి, అమరేందర్, డీపిఓ శి, మేనేజర్ యాకూబ్‌పాషా, మున్సిపల్ ఏఈ మీరా, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములు చేయాలి

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ఈనెల 22 నుండి పార్లమెంట్ మొట్టమొదటి బడ్జెట్ సమావేశాలు మొదలవుతున్నందున పార్లమెంట్ సభ్యుడినైన నా నుండి ప్రజలు ఎన్నో ఆశిస్తారని, వారి అంచనాలకు అనుగుణంగా ప్రశ్నోత్తరాల సమయంలో జిల్లా ప్రజల సమస్యలపై వివరించడానికి ఇలాంటి సమీక్ష కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అందరికి అందేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేల్‌లు మాట్లాడుతూ.. పార్లమెంట్ సభ్యులు కేంద్ర ప్రభుత్వం నుడి ఎక్కువ నిధులు పొంది ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో జరుగుతన్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై అందరికీ అవగాహన ఉండాలని, జిల్లాలో లేని, జిల్లాకు అవసరమైన పథకాలు గుర్తించి వాటి కార్యాచరణకు వివరాలు అందించాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనుల వివరాలను ఎంపీకి అందించాలని, వారు పనుల పురోగతిని ఇంకా ముందుకు తీసుకెళ్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్, జిల్లా గ్రామీణఅభివృద్ధి అధికారి ఎం.ఎ.కృష్ణన్, జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, మున్సిపల్ చైర్మన్‌లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల

*బీబీనగర్, జూలై 19 ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచు శ్రీనివాస్ మృతి చెందాడన్న విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మృతుని నివాసానికి వెళ్లి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. చిన్న వయస్సులోనే సర్పంచుగా ఈ గ్రామానికి చేసిన సేవలను ప్రస్తుతించారు. ఆయన మరణం తండాకు తీరని లోటన్నారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, రైతు బంధు మాజీ కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, గాదె నరేందర్‌రెడ్డి, రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్‌రెడ్డి తదితరులున్నారు.



అదే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గోళి పింగల్‌రెడ్డితో పాటు పలువురు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి తరుణ్‌రెడ్డి శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు నాయక్, జిల్లా కోశాధికారి భాను, బిచ్చ నాయక్, బర్మావత్ శ్రీను నాయక్ తదితరులున్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో పీఆర్‌టీయు ముందంజ

*హాలియా, ప్రభాతవార్త, జూలై 19:*

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో పీఆర్‌టీయు సంఘం ముందంజలో ఉన్నదని సంఘం అనుముల మండల అధ్యక్ష, కార్యదర్శులు చెన్ను వెంకట్‌రెడ్డి మంచికంటి మధులు అన్నారు. శుక్రవారం పీఆర్‌టీయు టీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అనుముల మండలంలోని జెడ్‌పీహెచ్‌ఎస్ పులిమామిడి, మారేపల్లి, యాచార, చింతగూడెం, చల్మారెడ్డిగూడెం, కొత్తపల్లి, హాలియాలో నిర్వహించారు ఈసందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులకు స్పెషల్ టీచర్లను రెగ్యులర్ చేయించడం, స్పెషల్ క్యాజువల్ లీవులు ఇప్పించడంలో, చైల్డ్ కేర్ లీవ్, ఉపాధ్యాయులకు పీఆర్‌సీ వంటి సమస్యలను ప్రభుత్వంలో సానుకూలంగా ఉంటూ



పరిష్కరించగలుగుతున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు కొల్లి శ్రీనివాస్‌రెడ్డి, గుర్రం రవి, మంద సైదులురావుగౌతం, హైమద్, రాములు, లోక్యనాయక్, హరివర్ధన్, సైదిరెడ్డి, నర్సింహారెడ్డి ముస్తాపా, వెంకట్‌రెడ్డి, శివ, ప్రసాద్, కృపాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నగ్రామీణ వైద్యులను ప్రొత్సహిస్తున్న సీఎంః మండల అధ్యక్షులు వెంకట్‌రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, జూలై 19:*



గ్రామీణ వైద్యులను ప్రొత్సహిస్తూ వారికి ప్రాధాన్యత కల్పిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేయడాన్ని హర్షిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు కత్తి కోటిరెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం హాలియాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్ల నిరుపేదలకు సేవలు అందిస్తున్న అర్‌ఎంపీలు, పీఎమ్‌పీలకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు అదేశాలు ఇవ్వడం సంతోష దాయకమన్నారు. కార్యక్రమంలో హాలియా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సలహా దారులు యడవల్లి నరేందర్‌రెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, పిల్లి అంజ నేయులు, సపావట్ పాండునాయక్, నక్కా అంజిరెడ్డి, కొత్త వెంకటేష్, సంద్రాల సైదులు, ఈసీ జానయ్య, చాపల సైదులు, శ్రీను పాల్గొన్నారు.

# వ్యాపారస్తులు తప్పనిసరిగా సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలి : ఎస్ఐ రమేష్

**బీబీనగర్, జూలై 19 ప్రభాతవార్త** వ్యాపారస్తులు తప్పని సరిగ్గా సిసి కెమరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ రమేష్ తెలిపారు. మండల కేంద్రంలోని వ్యాపారస్తులు తమ సంస్థల వద్ద తీసుకోవాలిసన భద్రతా చర్యలపై గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో పలు సూచనలు చేశారు. చోరీలు, నేరాల నియంత్రన కోసం సిసి కెమరాలు ఎంతో అవసరమన్నారు. సిసి కెమరాల ద్వారా చోరీలకు నేరాలకు పాల్పడిన వ్యక్తులను పట్టుకోవడం సులభతరమన్నారు. సిసి కెమరాలు ఏఆర్పటు చేసుకోవలని సూచించారు.



# సిఎం రేవంత్, ఎమ్మెల్యే కోమటిరెడ్డిల చిత్ర పటాలకు పాలాభిషేకం

*చౌటుప్పల్, జూలై 19 ప్రభాతవార్త*

రైతులకు ఏక కాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేయడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం స్థానిక ఆర్టీసి బస్టాండ్ ముందు జాతీయ రహదారిపై సిఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఫోటో ఎగ్జిబిషన్ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

*చౌటుప్పల్, జూలై 19 ప్రభాతవార్త*



హైద్రాబాద్‌లో ఈ నెల 26 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమంపై ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్లను గురువారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తంబరేణి రవీందర్, మండల అద్యక్షులు తోర్పునూరి సాయిలుగౌడ్, గౌరవ అధ్యక్షులు విశ్వనాధ్ చంద్రశేఖర్, చింతల గణేష్, మెట్టు రామచంద్రారెడ్డి, ఊడుగు రమేస్, గంగాపురం కాటం రాజు, తమ్మకొండ నవీన్, సుక్క స్వామి, వనం రుషి రోషనగారి రాఘవేంద్ర, కందగట్ల కృష్ణ, భారత మధు, పగడాల శంకర్, దేశగోని రాజు, నల్లంకి మహేష్, కందగట్ల శంకర్, ఎలకరాజు నరేష్, లక్కు సత్తి, నాని, వనం రాజేష్, చిదుగుళ్ల నవీన్, జాజుల రామకృష్ణ తదితరున్నారు.

## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో నీళ్లతండా మాజీ సర్పంచ్ మృతి

*బీబీనగర్, జూలై 19 ప్రభాతవార్త*





రోడ్డు ప్రమాదంలో నీళ్లతండా మాజీ సర్పంచు చొక్ల తండా గ్రామానికి చెందిన నునావత్ శ్రీనివాస్ నాయక్ మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి రోడ్డులో గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు శ్రీనివాస్ నాయక్ ఉదయం తన మోటార్ సైకిల్‌పై బీబీనగర్‌కు వచ్చి సాయంత్రం తిరిగి ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో ప్రమావశాత్తు పంచముఖి వెంచర్ సమీపంలో చెట్టును ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో ముఖానికి బలమైన గాయాలు కావడం వల్ల అక్కడిక్కడే మృతది చెందినట్లు తెలిపారు. శ్రీనివాస్ భార్య నునావత్ పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆస్పరతికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

*చిట్యాల,జులై 19, ప్రభాతవార్త:*

చిట్యాల పట్టణంలో జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం రోడ్డు దాటుతున్న సంగిశెట్టి సుగుణమ్మకు హైదరాబాద్ నుండి నార్కట్‌పల్లి వెళుతున్న కారు ప్రమాదవశాత్తు ఢీ కొట్టడంతో కింద పడిపోయింది. పక్క ుండి వెళ్తున్న లారీ సుగుణమ్మపై నుండి వెళ్ళడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.



# డిసిసిబి చైర్మన్ కుంభంను అభినందించిన సింగిల్‌విండో చైర్మన్లు

**బీబీనగర్, జూలై 19 ప్రభాతవార్త** నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్‌గా ఎన్నికైన కుంభం శ్రీనివాస్‌రెడ్డిని గురువారం బీబీనగర్ సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డితో పాటు యాదగిరిగుట్ట, బొమ్మల రామారం సింగిల్‌విండో చైర్మన్లు రాంరెడ్డి, బాలనర్సింహులు కలిసి అభినందనలు తెలిపారు.



వార్త VAARTHA CLASSIFIEDS
CLASSIFIEDS

FOR SALE

★ In Bhongir 280 Sq Yards Independent House For Sale On Land Value Near Old Bus Stand Ready To Move, **Ramesh-9347392205.**

(Ro.No.16146)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి




**కోదాడ ప్రభాతవార్త:**
కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని కోరుతూ శుక్రవారం ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా చేసి ఏడిఓ కరుణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మహిళలకు అనేక రకమైనటువంటి హామీలు ఇచ్చి ఈరోజు వరకు అందులో కొన్నింటినీ నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారు. తక్షణమే మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని అన్నారు. మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని అన్నారు. మహిళలకు రూ.500కు గ్యాస్‌తో పాటు 200 యూనిట్ల విద్యుత్తు, ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు కానీ నేటి వరకు కళ్యాణ లక్ష్మి, ఒంటరి మహిళలకు రూ.2500 ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. కాబట్టి ప్రభుత్వం స్పందించి యుద్ధప్రతిపాదిక ఒంటిరి మహిళలకు 2500, అదేవిధంగా కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం అందించాలని డిమాండ్ చేస్తూ నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో పిఒడబ్ల్యూ హుజూర్నగర్ కోదాడ జీ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మి పావని, శ్యామల దుర్గ, అలివేలు షర్మ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక విద్యతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు



**కోదాడ ప్రభాతవార్త:**
ఉన్నత విద్యా ప్రమాణాలతో కూడుకున్న సాంకేతికను విద్యను అందించే ఉమ్మడి జిల్లాలోని ఏకైక ఇంజనీరింగ్ మహిళా కళాశాల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల అని చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కళాశాలలో డిప్లమా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. డిప్లమా కోర్సుతో త్వరగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందవచ్చు అన్నారు. కళాశాల నుండి డిప్లమా పూర్తి చేసిన అనేకమంది విద్యార్థులు నేడు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారన్నారు. విద్యార్థినీలు కళాశాల యాజ మాన్యం కల్పించే సదుపాయాలు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, అకాడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావులు మాట్లాడుతూ.. మహిళా సాధికారతకు ప్రతీకగా కిట్స్ కళాశాల నిలుస్తుందన్నారు. విద్యార్థులు ఇష్ట పడి చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో కృష్ణా రావు, హెచ్ఓడిలు రమేష్, నరేశ్ రెడ్డి, స్రవంతి, జనార్ధన్, అధ్యపకులు పాల్గొన్నారు.

# మండలంలో 2272 మందికి రుణమాఫీ

**నడిగూడెం,జూలై19, ప్రభాతవార్త :**
మండలంలో రూ.లక్షలోపు రుణమాఫీ 2272 మందికి వర్తించింది. వ్యవసాయ శాఖ అధికారులు వివరాలను సేకరించి అర్హులైన వారిని గుర్తించి రూ.1లక్ష రుణమాఫీ జరిగేలా చర్యలు తీసుకున్నారు. మండలంలోని 15 గ్రామపంచాయతీల్లో వివరాలను సేకరించారు. రేషన్‌కార్డు లేని వారి ఇండ్లకు వెళ్లి రుణమాఫీకు అర్హులా ..? అనే విషయమై విచారించారు. రేషన్‌కార్డు లేకపోయినప్పటికి వివరాలను తెలుసుకుని అర్హులకు ఖాతాల్లో రుణమాఫీ సొమ్ము జమ అయ్యేలా చూస్తున్నారు. రైతులు గ్రామాల్లో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మునగాల డాక్టర్‌పై సస్పెన్షన్ వేటు

**మునగాల ప్రభాతవార్త:**
మునగాల మెడికల్ ఆఫీసర్ రవీందర్‌పై జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సస్పెన్షన్ వేటు విధించారు. మునగాల మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్నాయన విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నట్లు ఆకస్మిక తనిఖీ సమయంలో తేలింది అన్నారు. సీజనలు వ్యాధుల సమయంలో డాక్టర్ విధులకు హాజరు కానీ కారణమైన అతనిపై సస్పెన్షన్ వేటు విధించినట్లు చెప్పారు.

# ఎస్సీ బాలుర హాస్టల్ ఆకస్మిక తనఖీ చేసిన ఆర్డీఓ

**కోదాడ ప్రభాతవార్త:**
సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా వార్డెన్లు చర్యలు తీసుకోవాలని కోదాడ ప్రత్యేక అధికారి, ఆర్డీఓ సిహెచ్ సూర్య నారాయణ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్డులో గల బాలుర ఎస్సీ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసారు. హాస్టల్ పరిసరాలు, విద్యార్థులు ఉండే గదులు, డైనింగ్ హాల్, వంట గది, స్టోర్ రూమ్ పరిశీలించారు. పరిసరాలు డైనింగ్ రూమ్, విద్యార్థుల గదుల్లో అపరిశుభ్రత గమనించి వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం హాస్టల్‌లో మెనూ ప్రకారంగా అందిస్తున్నారా అని విద్యార్థులను అడగ్గా విద్యార్థులు భోజనం సరిగా లేదని చెప్పారు. అనంతరం డైనింగ్ హాల్, స్టడీ రూమ్‌లు, భోజనం తదితర అంశాలపై సూచనలు చేశారు. మళ్ళీ తనిఖీ వచ్చే వరకు మెరుగు పరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిటి అనిల్ కుమార్, సిసి విక్రమ్, వార్డెన్ వెంకట్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.



# విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**అనంతగిరి ప్రభాతవార్త:**



మండల పరిధిలోని పాలవరం ఆవాస గ్రామమైన రంగయ్య గూడెం ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు సతీష్ ఆధ్వర్యంలో ఓ దాత సహాయంతో శుక్రవారం ఎంఈఓ సలీం షరీఫ్ చేతుల మీదుగా పాఠశాలలోని విద్యార్థులందరికీ పుస్తకాలు, బ్యాగులు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సలీం షరీఫ్ మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాలలో రాణించాలని వారు అన్నారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సామాగ్రి అందజేసిన దాతను ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా తుర్కాశాల అధ్యక్షుడు ఎస్కే యాకోబ్ పాషా, ఉపాధ్యాయులు ఉపేందర్, పాలారం బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎస్‌డి.సైదులు, మాజీ ఉప సర్పంచ్ కమల్, గ్రామ పెద్దలు సయ్యద్ ఫిరాజ్, కాసిం రాజ్యా, షరీఫ్, హుస్సేన్,సైదా, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పని చేయాలి: తహసిల్దార్



**మునగాల ప్రభాతవార్త:** మండలంలోని ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేయాలని తహసిల్దార్ ఆంజనేయులు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్ఎస్పీ నీటి విడుదలను దృష్ట్యా ఇరిగేషన్ పోలీస్ రెవెన్యూ పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. మండల పరిధిలోని కొక్కిరేణి నుండి కృష్ణానగర్ వరకు ఎన్ఎస్పి కాల్వకు ఎలాంటి బుంగలు పడకుండా ప్రమాదవశాత్తు కాలువ నీటి విడుదల గమనించిక ప్రజలు ప్రాణ నష్టం జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయల్, డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ రాధారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



# సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు

**నడిగూడెం,జూలై19, ప్రభాతవార్త :**
వర్షాలు కురుస్తుండడంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యశాఖ అధికారులు గ్రామాల ప్రత్యేకాధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా దోమల నివారణ చర్యలను చేపట్టారు. దోమకాటుతో ప్రజలు జ్వరాల బారిన పడుతుండడంతో రెండు, మూడు రోజులుగా గ్రామాల్లో దోమల నివారణ మందులను పిచికారి చేస్తున్నారు. గుంతల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టారు. దోమల వాలకుండా జాగ్రత్త పడు తున్నారు. గ్రామాల్లో వైద్యశిబిరాలను నిర్వహించి మందులను పంపిణీ చేస్తున్నారు. త్రిపురవరం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారు. ఏ గ్రామంలో అయినా జ్వరాలు ప్రబలగానే సమాచారం తెలుసుకుని నివారణ చర్యలు తీసుకుంటున్నారు. మురుగు కాలువలలో బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త పడుతున్నారు.

# రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు

–చల్లబడ్డ వాతావరణం

**నడిగూడెం,జూలై19, ప్రభాతవార్త :** మండలంలో రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఉక్కపోతతో ఎండవేడిమికి ఇబ్బందులు పడుతున్న జనం వర్షం రాకతో ఉపశమనం పొందారు. మరోఠ రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొనడంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు. వాగులు, వంకలు పొంగి పొర్లే అవకాశం ఉండడంతో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. భూమిపై తేమశాతం పెరిగింది. రైతులు వానాకాలం వ్యవసాయ పనులను ముమ్మరం చేయనున్నారు. ఇప్పటికే నారుమల్లు పోసి నాట్లు వేసేందుకు సిద్ధమైన రైతాంగానికి రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు ఎంతగానో ఊరటనిచ్చాయి. దుక్కులు దున్ని, జీలుగు విత్తనాలను సైతం చల్లారు. వర్షాలు కురవడం నిలిచిపోగానే ఇక వానాకాలం వ్యవసాయ పనులను ముమ్మరం చేయనున్నారు. ఆగష్టు 15 నాటికి నాట్లు వేసే ప్రక్రియను పూర్తి చేయనున్నారు. ఈ ఏడాది వర్షాలు ఆశాజనకంగా ఉంటాయని రైతులు భావిస్తున్నారు. రెండు పంటలు పండించుకునే అవకాశం కలుగుతుంది. ఏది ఏమైనప్పటికి వర్షాలు కురుస్తుండడంతో ఎండ వేడిమి, ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న జనానికి ఉపశమనం కలుగగా రైతులు వానాకాలం వ్యసాయ పనులను ముమ్మరం చేయనున్నారు.

# విద్యార్థులకు వైద్య పరీక్షలు

**నడిగూడెం,జూలై19, ప్రభాతవార్త :**




మండల కేంద్రమైన నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించి పరీక్షలు చేశారు. త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ .. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలన్నారు. నీరు, ఆహారాన్ని తీసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. వంట గదిని పరిశీలించారు. శుభ్రతతో కూడిన ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. ఈగలు వాలకుండా మూతలు కప్పి ఉంచాలన్నారు. డీ వార్మింగ్ మాత్రలు క్రమం తప్పకుండా వేసుకోవాలన్నారు. చేతుల పరిశుభ్రత గురించి వివరించారు. హాస్టల్‌లో విద్యార్థులు నిద్రించే గదులలో దోమలు రాకుండా జాగ్రత్త పడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి హరినాథ్, ప్రిన్సిపల్ వాణి, వైద్యసిబ్బంది కృష్ణమూర్తి, రాధ, మహేశ్వరి, వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.




# ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**

**డిండిలో ఎడ్లబండ్లు,ట్రాక్టర్లతో భారీర్యాలీ**

*డిండి, జూలై 19, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యము వస్తే రైతులకు రూపాయలు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చెప్పిన హామీని నిలబెట్టుకుంటూ మొదటి విడతగా రూ 1లక్ష రుణమాఫీకి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పేర్కొన్నారు. శుక్రవారం డిండి మండల కేంద్రంలోని వ్యవసాయ క్షేత్రం ఫామ్ నుండి మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు ఎడ్లబండ్లతో ట్రాక్టర్లతో రైతులు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో ర్యాలీలు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపాలని ఆయన రైతులను కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కోరారు. అనంతరం రైతులతో కలిసి ఎడ్లబండ్లు ట్రాక్టర్లతో భారీగా ర్యాలీ చేపట్టారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ 31వేల కోట్లతో రైతులకు రుణమాఫీ తెలంగాణ కాంగ్రెస్ సర్కారు మాత్రమే అమలు చేస్తుందన్నారు. ఎవరు ఎన్ని ఛాలెంజ్‌లు చేసినా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతురుణాలు మాఫీ చేస్తూ వ్యవసాయం దండగ కాదు పండుగని నిరూపించి రైతు పక్షపాతిగా నిలిచారన్నారు. రైతు రుణాలను మాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డికి ఆయన దేవరకొండ నియోజకవర్గ రైతుల తరఫున ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని



వెంకటేశ్వరరావు, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌యాదవ్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు రామ్‌సింగ్, సిరాజ్ ఖాన్, దొంతినేని యాదగిరి రావు, నాగార్జునరెడ్డి, జంగారెడ్డి, భాస్కర్‌రెడ్డి, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ మేకల కాశన్న, మాజీ ఎంపిటిసి వెంకటయ్య, మాజీ సర్పంచ్ దొంతినేనినాగేశ్వర్, ఎన్ఎస్‌యుఐ నాయకులు పున్న దినేష్, పొలం లక్ష్మణ్, మందుల పోషాల్, వావిళ్ల సలయ్య, లకుపతినాయక్, ముడావత్ భీముడు, గడ్డమీది సాయి, నరేష్, ఎంఎ ఖలీం, ఖాదర్, ఉమర్, ఖయ్యూం, ఎర్రారం మాజీ సర్పంచి బొడ్డుపల్లి మల్లేషం, కానుగుల శ్రీనివాసులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక రైతుకి రైతు రుణమాఫీ అమలు చేయాలి

*డిండి, జూలై 19,ప్రభాతవార్త*




అర్హులైన ప్రతి ఒక్కర రైతు రుణమాఫీని అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ డిమాండ్ చేశారు. శుక్రవారం డిండి మండల శాఖ నిర్మాణ సమావేశానికి అధ్యక్షత సాగర్ వహించగా. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు తూం బుచ్చిరెడ్డిలు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క రైతుకి రైతు రుణమాఫీ అమలు చేయాలని, గృహజ్యోతి పథకం పూర్తిస్థాయిలో అమలు పర్చాలని అంటూ గుండ్లపల్లి శాఖ బలోపేతానికి అందరు కృషి చేయాలన్నారు. అదేవిధంగా స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని, రానున్న రోజుల్లో పార్టీ ఏ పిలుపు ఇచ్చిన ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మహ్మద్ మొహినొద్దీన్, మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, సహాయ కార్యదర్శులు తిప్పర్తి విజేందర్‌రెడ్డి, బొల్లె శైలేష్, కార్యవర్గం సభ్యులు కేశవులు, నూనె వెంకటేశ్వర్లు, ఎనమల్ల నవీన్, లక్ష్మారెడ్డి, గోవర్ధన్, సలీం, లింగం, గంగయ్య పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని పండుగలా చేసిన ఘనత కాంగ్రెస్‌దే

**రుణమాఫీ చారిత్రాత్మక విజయం**

**మాజీ జడ్పీటిసి మాద యాదగిరి**

*కట్టంగూర్, జూలై 19,ప్రభాతవార్త*



వ్యవసాయాన్ని పండుగలా మార్చి, రైతులను రారాజుగా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ఆ క్రమంలో రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయడం, తొలివిడత రూ.లక్షను మాఫీ చేయడం ఓ చరిత్రాత్మక విజయమని కట్టంగూర్ మాజీ జడ్పీటిసి మాద యాదగిరి పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీని చేస్తూ తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో జరిగిన రైతు రుణమాఫీ, తర్వాత మళ్లీ ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. తెలంగాణలో రుణమాఫీ పథకం రైతు సంక్షేమ విధానాల్లో ఓ గొప్ప కార్యక్రమంగా, యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ ఏర్పాటు విషయంలోనైనా, ఆరు గ్యారంటీల అమలు విషయంలో నైనా, నేటి రైతు రుణమాఫీ విషయం లోనైనా కాంగ్రెస్ ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకుందని మాద యాదగిరి తెలిపారు. రూ.1లక్ష లోపు అప్పులున్న మండలంలో దాదాపు 2515 మంది రైతులు ఈరోజుతో రుణ విముక్తులయ్యారని, జులై చివరిలోగా రూ.1.5లక్షల రుణాలున్నవారు, ఆ తర్వాత రూ.2లక్షల రుణాలున్నవారి ఖాతాల్లోనూ డబ్బులు వేసి ఆగస్టు నెల పూర్తి కాకముందే కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసి తీరుతుందన్నారు. రైతు రుణమాఫీ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంలకు మండలంలోని రైతుల తరపున మాద యాదగిరి కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్‌వాడీల బడిబాట

*డిండి,జూలై 19, ప్రభాతవార్త*



ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కందుకూరు సెక్టార్‌లోని అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కందుకూరులో అంగన్‌వాడీ బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలను నాటారు. ప్రతి ఒక్క చిన్నారిని అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలన్నారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె.రమణ, సరిత, ఆశ , పుష్పలత పాల్గొన్నారు.

# టీచర్లు రావాలి...పాఠశాల గేటు తాళం తెరవాలి

**-8-55 గంటల సమయంలో పాఠశాల గేటు ముందు పడిగాపులుగాస్తున్న విద్యార్థులు**

**- మండల విద్యావనరుల కేంద్రం ఆవరణంలోని పాఠశాల విద్యార్థుల అవస్వస్థలు**

**-పాఠశాలలో మూత్రశాలలు లేక బహిరంగ ప్రదేశాలకు వెళ్లుతున్న విద్యార్థులు**

**-సమస్యల వలయంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల**

**-మా సమస్యలను పరష్కరించాలని జిల్లా అధికారులను వేడుకుంటున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు**

*పెద్దఅడిశర్లపల్లి,జూలై19,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల గేటు తాళం ఉదయం 8గంటల55నిల సమయంలో తీయకపోవడంతో పాఠశాలకు వచ్చిన విద్యార్థులు గేటు ముందల పడిగాపులు గాస్తు టీచర్లు కోసం ఎదురుచుస్తున్న సంఘటన నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలం కేంద్రంలో శుక్రవారం నాడు చోటుచేసుకుంది, 9గంటల సమయం తరువాత టీచర్ వచ్చి పాఠశాల గేటును తీయడంతో విద్యార్థులు పాఠశాలలోనికి వెళ్లినారు, మండల విద్యావనరుల కేంద్రంలోని పాఠశాలలో నిత్యం విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న మండల విద్యాశాఖ అధికారి పట్టించుకోకపోవడంతో తల్లిదండ్రులు ప్రభుత్వపాఠశాలలపైన నమ్మకం సన్నగిల్లిపోతుందనడానికి ఈ పాఠశాలలోని సమస్యలే కారణాలు, పాఠశాల ఆవరణంలో విద్యార్థులకు ఉండవలసిన మౌళిక సదుపాయులు త్రాగునీరు, ముత్రాశాలలు లేక చాల రోజుల నుంచి విదా ్యర్థులు ఇబ్బందులు పడుతు బహిరంగ ప్రదేశాలకు వెళ్లడం జరుగుతుంది, విద్యార్థులు ఆటలాడుకునే స్థలాల్లో వర్షపు నీరు నిలబడటం, పాఠశాల ఆవరణంలో పిచ్చిమొక్కలతో వేపుగా ముసకపోవడంతో విషసర్పాలు ఉన్నాయి అని విద్యార్థులు ఆందోళనలు చెందుతున్నారు, ఒక్కొక్కసారి పాఠశాలలోని తరగతి గదులు శుభ్రం చేయకుండనే విద్యార్థులకు ఉపాద్యాయులు పాఠాలు బోధించున్నట్లు విద్యార్థులు తెలియపరిచారు, రానున్నది వర్షకాలం కావున పాఠశాలోని తరగతి గదులు, పాఠశాల ఆవరణంలోని పరిసరాలు శుభ్రంగా లేకపోవడంతో దోమలు వ్యాప్తి చెంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడం జరుగుతుందని తల్లిదండ్రులు తమ ఆవేధనలు వ్యక్తం చేస్తున్నారు, జిల్లా అధికారులు పర్యవేశించి పాఠశాలలో విద్యార్థులు పడుతున్న సమస్యలు పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు, ఇట్టి విషయంపైన పాఠశాల ప్రదానోప్యాయులు, ఉపాద్యాయులతో మాట్లాడగా పాఠశాలలో ఉండవలసిన స్కావెంజర్ లేకపోవడంతో మేము ప్రతిరోజు గేటుకు తాళం తీయడం వేయడంతో పాటు పాఠశాలలోని తరగతి గదులను శుభ్రం చేసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.







# రుణమాఫీ పై హర్షం వ్యక్తం చేస్తూ సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**చిట్యాల,జులై 19, ప్రభాతవార్త:** లక్ష రూపాయల లోపు రైతుల రుణాలను రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ చిట్యాల మండలంలోని చిట్యాల మున్సి పాలిటీలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీని అమలు చేస్తుందన్నారు. రైతులకు రెండు లక్షల రుణాలను సైతం త్వరలోనే మాఫీ చేస్తుందని వారు పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి పోకల దేవదాసు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మినర్సింహ, పట్టణ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్య, మాజీ ఎంపిటిసిలు ఎద్దులపురి క్రిష్ణ ఇబ్రహీం, పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, నాయకులు దేశపాక రాజేష్, కుక్కల మోహన్, అద్దెల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కబ్జాదారులనుండి విముక్తి చేయండి

..ఎంపిడివోకు అంతంపేట గ్రామస్తుల ఫిర్యాదు

**మర్రిగూడ,19జూలై,ప్రభాతవార్త:** ప్రభుత్వ భూమిని రీసర్వే చేయించి గ్రామస్తులకు కేటాయించిన రైతు వేదిక,ఇతర నిర్మాణాలను గ్రామస్తులకు అందేవిదంగా న్యాయం చేయాలని మర్రిగూడ ఎంపిడివో జిని మున్నయ్యకు శుక్రవారం ఫిర్యాదు చేశారు.ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 6లో 5 ఎకరాల 2 గుంటల భూమిలో రైతు వేదిక నిర్మించారు.గతంలో భూ ఆక్రమణకు గురైందని గ్రామస్తులు పేర్కొనగా, మర్రిగూడ ఎంపిడివో ఆధ్వర్యంలో సర్వే చేయించినప్పటికీ కొందరు అట్టి భూమిలో ఇల్లు నిర్మాణం కోసం కబ్జా చేయడానికి ప్రయత్నించారంటూ వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ విషయంపై ఎంపిడివో తక్షణమే స్పందించి చండూరు ఆర్డీవో సుబ్రమణ్యంకు సమాచారం అందజేశారు.అనంతరం గట్టుప్పల ఎస్ఐ గుత్తా వెంకట్‌రెడ్డికి సంఘటనాస్థలంలో ప్రభుత్వ అధికారుల అనుమతి లేకుండా నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవడానికి ఎస్ఐకి వివరించారు.అంతంపేట గ్రామస్తుల కోరిక మేరకు తక్షణం రీ సర్వే చేయించి న్యాయం చేకూర్చేందుకు చర్యలు



చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ మాదగోని శేఖర్‌గౌడ్,మాజి ఎంపిటిసి నేనావత్ శంకర్ నాయక్,ఉప సర్పంచ్ సైదులు, గ్రామశాఖ ఐలయ్య, వార్డు సభ్యులు శంకర్, నరేష్, కిషన్, రమణ, వెంకట్, మరయ్య, గూడవు యాదయ్య,తోకల యాదయ్య,కుంటల వెంకటయ్య, మొగుదల సత్తయ్య,భీమనపల్లి యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.




# నేడు రైతు రుణమాఫీ సంబరాలు

...పాల్గొననున్న ఎమ్మెల్యే బాలునాయక్



**చందంపేట,19జూలై,ప్రభాతవార్త:** ఈ నెల 20 శనివారం రోజున చందంపేట,నేరేడుగొమ్ము మండల కేంద్రాలలో నిర్వహించే రైతు రుణమాఫీ సంబరాల్లో దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ పాల్గొనన్నుట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సంబరాల్లో ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పార్టీ ముఖ్య నాయకులు పేర్కొన్నారు.

# ఆవిష్కరణ ఓడిగా మారిన మన ఊరి బడి

...మన ఊరు మనబడి కార్యక్రమం పక్కాగా అమలు

..బడిలో పిల్లలతో పాటు తల్లిదండ్రులు,గ్రామస్తులను భాగం చేసిన వైనం

...ప్రధానోపాధ్యాయురాలి కృషితో ప్రభుత్వ బడికి అరుదైన గుర్తింపు

...అందరి భాగస్వామ్యంతో అడుగులు పడితే ఫలితం ఇలాగే ఉంటుంది

...చింతపల్లి మండల గడియగౌరారం ప్రాథమిక పాఠశాలపై ప్రత్యేక కథనం





**చింతపల్లి,19జులై,ప్రభాతవార్త:** సర్కార్ బడి అంటేనే అందరికీ చిన్నచూపు ఉంటుంది.ఆ బడికి పిల్లలను పంపాలంటే తల్లిదండ్రులు కూడా ససేమిరా అనే పరిస్థితులు వచ్చాయి.పాలకులు కూడా ప్రభుత్వ విద్యావ్యవస్థపై సవతితల్లి ప్రేమ చూపుతూ సర్కార్ చదువుకు అటకెక్కడానికి తమ వంతు పాత్ర పోషించాయి.ఇదే అదనుగా ప్రైవేట్ కార్పోరేట్ విద్య వ్యాపారాన్ని తనదైన శైలిలో ప్రోత్సహించాయి.నిరుపేద మధ్యతరగతి వారు ప్రైవేట్ పాఠశాలలవైపే ఆకర్షింపబడి ఆస్తులు అమ్ముకునే స్థితికి చేరకునే స్థితికి చేరుకున్న నేపథ్యంలో కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అనే నానుడి నిజం చేస్తూ ఓ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు పడిపోతున్న సర్కార్ బడిని అందరి సహకారంతో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అద్భుతమైన విద్యాలయంగా తీర్చిదిద్ది విద్యార్థులుపాఠశాలకు వచ్చేందుకు ఆసక్తి చూపని స్థాయినుండి రాష్ట్ర స్థాయిలో తల ఎత్తుకునేలా చేసిన వైనం నల్లగొండ జిల్లాలో వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళితే నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గడియ గౌరారం ప్రాథమిక పాఠశాలను ఎవరైనా ఓరా అనాల్సిందే.ఇదంతా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొణతం సునీత చేసిన అవిరాళ కృషికి నిదర్శనంగా నిలుస్తోంది.2013లో పాఠశాల ఉపాధ్యాయురాలుగా జాయినై ,అప్పుడు బూత్ బంగ్లాగా ఉన్న పాఠశాలకు 2021లో ప్రధానోపాధ్యాయురాలుగా బాధ్యతలు స్వీకరించారు. మన ఊరు మన బడి కింద అదనపు తరగతి గదుల నిర్మాణాలను పూర్తి చేయించారు.జిల్లా ఉత్తమ ఉపాధ్యా అవార్డు 2022లో పొందారు.ప్రతి 3వ శనివారం తల్లిదండ్రులు,ఉపాధ్యాఉల సమావేశం నిర్వహించారు. మదర్ అవేర్‌నెస్ ప్రోగ్రాం పేరిట విద్యార్థుల తల్లులను స్వాగత గీతాలతో ఆహ్వానించి వారికే స్నేహపూరిత ఆట పోటీలు నిర్వహించారు.ఉపాధ్యాయుల కొరత ఉన్నాగాని డిప్యటేషన్‌లలో ఉపాధ్యాయులను తెప్పించి పాఠశాలను నడిపించారు. విద్యార్థుల గ్రామస్తుల సహకారంతో సౌకర్యాల కల్పన, తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు సమావేశాలు, ఫలితాల్లో పైచేయి,ఇలా సర్కారు బడిని ఉన్నతంగా తీర్చిదిద్ది జూన్ 30న పాఠశాలనుండి బదిలి అయి జులై 1న నెల్వలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో చేరారు.విద్యార్థులను పాఠశాలలో నమోదు చేస్తున్న తీరును గ్రామస్తులు ప్రశంసించారు. ప్రధానోపాధ్యాయురాలిగా సునీత కృషితో విద్యార్థుల సంఖ్య తీరును పలువురు విద్యావేత్తలు ప్రశంసించారు.బెస్ట్ సర్వీస్ అందించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడి ,పిల్లలకు విద్యాబుద్దులతోపాటు తల్లిదండ్రులకు అవగాహన తదితర అంశాలపై ఆమె చేసిన కృషి వెలకట్టలేనిదని గ్రామ మాజి సర్పంచ్ ,ప్రజా ప్రతినిధులతోపాటు గ్రామ ప్రజలు అభినందించారు.

**కొణతల సునిత ప్రధానోపాధ్యాయురాలు:**

తరగతి గది ఒక డైనమిక్ స్పేస్ ,విద్యార్థులు విభిన్న సామాజిక ఆర్థిక నేపథ్యాలతో విభిన్న అభ్యసన సామర్థ్యాలతో ఉంటారు. ఇది ఉపాధ్యాయులకు ఒక చాలెంజ్.ఈ చాలెంజ్‌ను స్వీకరించారు.నా వృత్తిని ప్రేమించారు. పాఠశాల నిర్వహణలో కొన్ని ఒడిదొడుకులు ఎదురైనా సమర్థవంతంగా ఎదుర్కొని ముందుకెళ్లాను .తరగతి గదిని ఆకర్షణీయంగా విద్యార్థుల అభ్యసన శైలికి సౌకర్యవంతంగా ఉండేలా బోధనాపద్దతులు ఉపయోగించాను.నా జీవితంలోని ఈ అధ్యాయానికి వీడ్కోలు పలుకుతున్నప్పుడు చేదు తీపి కలయికలాగా ఉంది. ఈ పాఠశాల జ్ఞాపకాలు ఎల్లప్పుడూ నాతోనే ఉంటాయి.నాతోటి టీచర్ల,పేరెంట్స్,గ్రామస్తుల సహకారం మరువలేనిది.నాకు మార్గదర్శకాలుగా ఉన్నవారికి కృతజ్ఞతలు.

# ఉపాధ్యాయ సభ్యత్వ నమోదు

...పిఆర్‌టియు



**మర్రిగూడ,19జులై,ప్రభాతవార్త:** పిఆర్‌టికు టిఎస్ సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా మర్రిగూడ జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. పిఆర్‌టియు,యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు,సభ్యులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భగీరథ త్రాగునీరు లేక తిరుగండ్లపల్లి గొంతెండుతోంది

**మర్రిగూడ,19జులై,ప్రభాతవార్త:** గత 15 రోజులుగా తిరుగండ్లపల్లి గ్రామానికి భగీరథ తాగునీరు సరఫరా లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని గ్రామ మాజి సర్పంచ్ అయితెపాక జంగయ్య ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు మర్రిగూడ ఎంపిడివో జిని మున్నయ్యకు శుక్రవారం ఫిర్యాదు చేశారు.గ్రామంలో ఉన్న భగీరథ ట్యాంకులోకి నీరు చేరక రెండు వారాలకు పైగా అయిందని గ్రామస్తులు పేర్కొన్నారు.వెంటనే స్పందించిన ఎంపిడివో సంబందిత అధికారులకు ఫోన్ ద్వారా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.

# పల్లె వెలుగు బస్సులను పునరుద్ధరించాలి

...ధరణిపతి రమణారావు



**చింతపల్లి,19జులై,ప్రభాతవార్త:** దేవరకొండ డిపోనుండి చింతపల్లి మాల్ వరకు పల్లె వెలుగు బస్సులు కనిపించడంలేదని ,దీంతో ప్రజలు ,విద్యార్థులు ఇబ్బందులకు గురవు తున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు ధరణిపతి రమణారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.దేవరకొండ నుండి కేవలం ఉదయం 8 గంటలకు సంతోష్‌నగర్ వరకు మాత్రమే పల్లె వెలుగు బస్సు వెళుతుందని ,తిరిగి డిపోకు చేరకుంటుందని,దీంతో ప్రజలు ,విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ,ఎక్కువ మొత్తంలో ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు బస్ పాస్‌లు ఉన్నప్పటికి పల్లె వెలుగు బస్సులు లేకపోవడంతో విద్యార్థులు డబ్బులు వెచ్చించి ఆటోల్లో ప్రయాణిస్తున్నారని, ఈ విషయంపై అధికారులు స్పందించి విద్యార్థులు,ప్రజల సౌకర్యార్థం బస్సులను పునరుద్దరించాలని కోరారు.ఈ విషయంపై నల్లగొండ రీజినల్ మేనేజర్,దేవరకొండ డిఎంకు ఫోన్ ద్వారా విజ్ఞపినత చేయడం జరిగిందని ఆయన ప్రకటనలో తెలిపారు.

# దొంగతనం కేసులో వ్యక్తికి ఏడాది జైలు శిక్ష

..ఎస్ఐ యాదయ్య

**చింతపల్లి,19జులై,ప్రభాతవార్త:** దొంగతనం కేసులో వ్యక్తికి సంవత్సరం కఠిన కారాగార శిక్షతోపాటు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ దేవరకొండ ప్రిన్సిపల్ జూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ పి.రవీందర్ శుక్రవారం తీర్పు వెల్లడించారని చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతపల్లి మండల పరిధిలోని తీదేడు వెంకటంపేట గ్రామ పరిధిలోని కలగోని భాగ్యమ్మ ఇంట్లో 7 నెలల క్రితం గద్దం విష్ణుమూర్తి అనే వ్యక్తి 17 తులాల వెండి పట్టాగొలుసులు దొంగతనం చేశాడు.బాధితురాలి భర్త సత్తయ్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసి ఆధారాలతో చార్జిషీట్ దేవరకొండ కోర్టులో ఫైల్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.అనంతరం కేసును విచారించిన దేవరకొండ కోర్టు పిఐజె, ఎఫ్సీఎం సదరు శిక్ష ఖరారు చేసిందని ,ఈ కేసు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంతోష్‌కుమార్ సాక్ష్యాధారాలతో నిందితుడిని శిక్ష పడేలా చేశారని, సాక్షాదారాలను ప్రవేశపెట్టి నిందుతుడికి శిక్షపడేలా కృషి చేసిన కోర్టు కానిస్టేబుల్ నగేష్,లైసెన్స్ ఆఫీసర్ శ్రావణకుమారిని జిల్లా ఎస్పీ అభినందించారు.






# కాంగ్రెస్... అన్నదాతల పక్షపాతి

నమ్ముల విజయ్ కుమార్ గౌడ్



**చిట్యాల రూరల్, జులై 19, ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి రైతుల రుణాలను మాఫీ చేసి, తమ ప్రభుత్వం అన్నదాతల పక్షపాతి అని నిరూపించుకుందని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. మొదటి విడతలో రూ.లక్ష రైతు రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఆయన పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు. దేశంలోనే తొలిసారిగా ఏకకాలంలో రూ.2లక్షల వరకు రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా రుణమాఫీ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి బండ కిష్టయ్య, మాజీ సర్పంచి ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, నాయకులు బండ అంజయ్య, దుబ్బ కుమారస్వామి, బండ లింగస్వామి, దోర్నాల రామచంద్రం, కుంభం భాషయ్య, అన్నెబోయిన రమేష్, చెరుకు స్వామి, రాచకొండ శ్రీనివాస్, మారగోని అంజయ్య, అంబాల ప్రవీణ్, బుస్సు మధుసూదన్, బొడిగె బాలరాజు, గోపగోని నర్సింహ, రెడపాక యాదయ్య, బుస్సు శ్రీనివాస్, రెడపాక స్వామి, మిద్దెల మధు, చెరుకుపల్లి బాబు, నక్కెర్తి శ్రీను, బడే రవి, రెడపాక రాములు, బండ భిక్షం, అన్నెబోయిన శివప్రసాద్, జివాజి మహేష్, శేఖర్, చెరుకు వెంకటేష్, నమ్ముల లోకేష్, కుర్మతి లింగస్వామి, దోర్నాల మహేష్, రెడపాక చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నకు చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది



**చిట్యాల రూరల్, జులై 19, ప్రభాతవార్త:** వ్యవసాయాన్ని లాభసాటిగా చేసి రైతన్నకు చేయూతనిచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని డిసిసి ఉపాధ్యక్షుడు కందిమళ్ళ శిశుపాల్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి పేర్కొన్నారు. మొదటి విడతలో మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో ఏఐసిసి నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేములవీరేశం చిత్రపటాలకు వారు పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం క్షీరాభిషేకం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే మాట కట్టుబడి ఉంటుందని ఇంత పెద్దమొత్తంలో రుణమాఫీ చేయడం సిఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న గొప్ప నిర్ణయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గంట్ల రవీందర్‌రెడ్డి, పొట్లపల్లి రవి, పొట్లపల్లి నగేష్, మునుకుంట్ల భిక్షం, ఒర్సు యాదయ్య, ఒర్సు సైదులు, దూదిగామ అంజయ్య, మోర అచ్చయ్య, ఏర్పుల ఈదయ్య, శిరసు ఇద్దయ్య, నూతి తిరుమలేష్, ఈరటి మహేష్, గుండెబోయిన శంకరయ్య, గుండెబోయిన చంద్రం, నీలకంఠం రాజు, మత్స్యగిరి, రవీందర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, శంకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాన్ సేవలు అభినందనీయం

**నార్కట్‌పల్లి, జులై 19 ప్రభాతవార్త** స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ నార్కట్‌పల్లి పేరుతో నార్కట్‌పల్లి జడ్‌పిహెచ్‌ఎస్ లో ఇప్పటివరకు చదువుకున్న విద్యార్థులను ఏకతాటిపై తెచ్చి ఆపదలో ఉన్న పూర్వ విద్యార్థులకు ఆర్థికంగా హార్దికంగా సహాయ సహకారాలను అందిస్తున్న స్వాన్ సభ్యుల సేవలు అభినందనీయమని ఎన్ఆర్ఐ నరేష్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం సంస్థ సభ్యులంతా కలిసి హైద్రాబాదులోని నరేష్ రెడ్డి నివాసంలో కలుసుకుని వారు ఇప్పటివరకు చేసిన కార్యక్రమాలను వివరించగా ఆయన వారిని అభినందిస్తూ తన వంతు సహకారంగా 10 వేలు ఆర్థిక సహాయం అందించారు.పసునూరి రవీందర్ రెడ్డి, వంగాల శ్రీధర్ , ఆర్ బాలు, అనీష్ రెడ్డి తదితరులు కూడా తమ వంతు ఆర్థిక సహాయ సహకారాలను అందించి భవిష్యత్తులో సహాయ పడతామని హామీ ఇచ్చారు.చదువుకున్న పాఠశాలకు చెందిన ఏ విద్యార్థికైనా ఎటువంటి సహాయం అవసర మయినా ముందుండాలనే ఉద్దేశ్యంతో ప్రారంభించిన సంస్థ అనతికాలంలోనే రాష్ట్ర స్థాయిలో ఉర్రింపు పొందిందని అధ్యక్షుడు మామిళ్ళ సత్తి రెడ్డి తెలిపారు. పాఠశాల పూర్వ విద్యార్థులు సభ్యత్వం పొంది తమకు విద్యా బుద్ధులు నేర్పిన పాఠశాల రుణం తీర్చుకోడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్వాన్ సభ్యులు మెరుగు శ్రవణ్ కుమార్, నవీన్ కుమార్ తదితరులు హాజరయ్యారు.





# బలరాం మృతదేహానికి నాయకులు నివాళి

**చిట్యాల రూరల్, జులై 19, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని తాళ్ళవెల్లంల గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యూటిఎఫ్) ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు నల్లబెల్లి బలరాం గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆ గ్రామ తాజా మాజీ ఎంపిటిసి సభ్యుడు వడ్డేపల్లి లక్ష్మయ్య నేత, తాజా మాజీ సర్పంచి జనగాం రవీందర్‌గౌడ్‌లు శుక్రవారం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. అనంతరం నిర్వహించిన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. బలరాంతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.



# విమలమ్మకు నివాళులు అర్పించిన ఉషయ్య



**నార్కట్‌పల్లి, జులై 19 ప్రభాతవార్త** మండలంలోని జువ్విగూడెం గ్రామానికి చెందిన పార్టీ నాయకులు అలుగుబెల్లి నర్సి రెడ్డి తల్లి విమలమ్మ దశదిన కర్మ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య.కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జాన్ రెడ్డి, నర్సింగ్ రావు, నర్సి రెడ్డి, మధుసూధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సూర్య, అశోక్ రెడ్డి, పల్లె నరేందర్ రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి

**నార్కట్‌పల్లి, జులై 19 ప్రభాతవార్త**





ట్రాక్టర్‌తో పొలం దున్నుతుండగా ప్రమాదవశాత్తు అది తిరబడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పల్లెపాడు గ్రామానికి చెందిన మంటిపల్లి నరసింహ (50) సాయంకాలం సమయంలో అదే గ్రామానికి చెందిన పల్సాని నర్సిరెడ్డి పొలాన్ని ట్రాక్టర్‌తో దున్నుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడింది.బురద పొలం కావడంతో నరసింహ మట్టిలో ఇరుక్కుపోయి ఊపిరాడక అక్కడికక్కడే మృతిచెందాడు.మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై అంతిరెడ్డి తెలిపారు.

# సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**చిట్యాల రూరల్, జులై 19, ప్రభాతవార్త:**



ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేసిన సందర్భంగా చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రైతులకు ఒకేసారి రూ.లక్ష రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పాలెం కృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండ మహేష్ నాయకులు సుర్వి లింగస్వామి, గడకారి సైదులు, బండ శేఖర్, బండ లింగస్వామి, వలిగొండ గోపాల్, సుర్వి లింగస్వామి, నజీర్, గుమ్మి కృష్ణారెడ్డి, బండ మత్స్యగిరి, గుమ్మి వెంగల్‌రెడ్డి, రాంరెడ్డి, వలిగొండ జంగయ్య, పాలెం అంజయ్య, మందుల శివ కుమార్, బండ రమేష్, పంతంగి లింగస్వామి, నర్సింహ, స్వామి, బుచ్చయ్య, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏబివిపి నగర కార్యదర్శిగా కొంపెల్లి సూర్య ఎంపిక



**చిట్యాల,జులై 19, ప్రభాతవార్త:** చిట్యాల నగర ఏబివిపి నూతన కార్యవర్గంను శుక్రవారం ఆ సంఘం నల్లగొండ సూర్యాపేట జిల్లాల సంఘటన మంత్రి సామల అఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. చిట్యాల నగర కార్యదర్శిగా కొంపెల్లి సూర్య, చరణ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు తనిష్, మణికంఠ, శివాజీ, బన్ని తదితరులు పాల్గొన్నారు.

వార్త



# అసౌకర్యాల నడుమ ఆరోగ్య కేంద్రాలు

**ప్రభాతవార్త-భువనగిరి**

**పల్లె ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు కరువు అవుతున్నాయి. ఏ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఉప ఆరోగ్య కేంద్రాలను చూసినా ఇరుకు గదులు.. అద్దె భవనాల్లోనే వైద్య సేవలు అందుతున్న దృష్యాలే దర్శనమిస్తున్నాయి. పాలకులు మారినా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవల తలరాతలు మాత్రం మారడం లేదు. యాదాద్రి భువనగిరి జిల్లాలో కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు లేక కింది స్థాయి సిబ్బందే వైద్య పరీక్షలు చేయడంతో పాటు మందులు వ్రాయడం.. పరీక్షలు చేయడం, మందు బిల్లలు ఇవ్వడం పరిపాటిగా కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో యధేచ్ఛగా కొనసాగుతుంది. వాస్తవంగా సీజనల్ వ్యాధులు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా అందుకు అవసరమైన మందులు పిహెచ్‌సిల్లో లేకపోవడంతో మెడికల్ షాపులకే వైద్య అధికారులు పురమాయిస్తున్నారు. ఏటా రూ.కోట్లు ప్రజా ఆరోగ్య వైద్య సేవల పేరిట విడుదల చేస్తున్నా అధికారుల అలసత్వంతో క్షేత్ర స్థాయిలో రోగులకు నిరంతరం ఉపయోగపడే మందులను సరఫరా చేయలేక చేతులు ఎత్తేస్తున్న సంఘటనలు లేకపోలేదు. ఫలితంగా సర్కారు దావఖానాకు నీను రాను బిడ్డో అనే సామెతను తీసిపోని చందనంగా కొంత మంది రోగులకు సమస్యలు ఎదురౌతున్నాయి. అందుకు నిలువెత్తు నిదర్శనం వలిగొండ మండలంలోని వెల్వర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమే నిదర్శనం. ఏ ఉద్యోగి ఎక్కడికి డిప్యూటేషన్‌పై వెల్తున్నారో, ఎప్పుడు గైర్హాజరు అవుతారో అంతుచిక్కని సమస్యలు మండల కేంద్రాల్లోని వైద్య అధికారులకే అంతుచిక్కని సంఘటనలు ఎదురౌతున్న సంఘటనలు సైతం లేకపోలేదు. ఏ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్ సెంటర్లను చూసినా పరిశుభ్రంగా నెలకొన్న సమస్యలే కాకుండా ఇరుకు గదులు, అద్దె భవనాల్లో కొనసాగుతున్న సబ్ సెంటర్లే దర్శనమిస్తున్నాయి. అందుకు నిలువెత్తు నిదర్శనం గుండాల మండల పరిధిలోని సబ్ సెంటర్లే.**


యాదగిరిగుట్ట పిహెచ్‌సి

ప్రభుత్వం మారుమూల పల్లె ప్రజానీకానికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్న బృహత్తర లక్ష్యంతో రూ.కోట్లు వెచ్చిస్తున్నా అధికారుల పర్యవేక్షణ, లోపభూయిష్టంగా మారుతున్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 17 మండలాల పరిధిలో మూడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కొనసాగుతున్నాయి. వీటి పరిధిలో 421 గ్రామ పంచాయతీయల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రూ.లక్షల విలువచేసే మందులను సరఫరా చేస్తున్నా ప్రజలకు నిత్యం ఉపయోగపడే సిప్రాన్, జెంటామైసిన్, బ్రూస్, ఫ్యాన్‌టాల్ మందుబిల్లలు, అమ్లో డిటిన్ గత కొంత కాలంగా సరఫరా నిల్చిపోయింది. గత్యంతరం లేక నిత్యం బిపి షుగర్ తగ్గుల మధ్య తీవ్ర ఇబ్బందులకు గురౌతున్న వయో వృద్ధులకు బెల్లా మందుబిల్లలను ఇచ్చి సగం.. సగం వేసుకోవాలని చెప్పాల్సిన దుస్థితి కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నెలకొంది. ఇదిలా ఉండగా జిల్లాలో 30 స్టాఫ్ నర్సులకు గాను 3, 24 సీనియర్ అసిస్టెంట్లకు గాను 5, ఎంపిహెచ్ఇఓ 18 పోస్టులకు గాను 2, 31 ల్యాబ్ అసిస్టెంట్లకు గాను 5, 22 ఫార్మసిస్టులకు గాను 3, 23 మెడికల్ ఆఫీసర్లకు గాను 15, 16 పిహెచ్ఓలకు గాను 2, ఎంపిహెచ్ఏ మెయిల్ 81 పోస్టులకు గాను 50, డిటిఎంఓ పోస్టులు 4కు 1, పిహెచ్ఏ పోస్టులు 15కు 15, ఎపిఎంఓ పోస్టులు 17కు 17 పోస్టులు ఖాళీలుగా ఉన్నట్లు వైద్య ఆరోగ్య శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

ఇదిలా ఉండగా జిల్లా నడిబొడ్డున ఉన్న ఏరియా ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా జనవరి 10, 1995లో అప్‌గ్రేడ్ చేశారు. పెండిగ వంద పడకల ఆస్పత్రి నిర్మాణానికి రూ.2.72 కోట్లతో నిర్మించిన భవనాన్ని 1999, ఏప్రిల్ 12న ప్రారంభించారు. అప్పటి నుంచి రోజుకు కొంత మేర వైద్య సేవలు అందుతున్నాయి. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిని రూ.1.25 కోట్లతో జులై 1, 2023న టి.హబ్‌ను ప్రారంభించారు. అదే ఆస్పత్రి ఆవరణలో నవజాత శిశు చికిత్సా కేంద్ర నిలయానికి అప్పటి ప్రభుత్వం రూ.45 లక్షలు మంజూరు చేసి అట్టి సేవలను మే 20, 2022న అందుబాటులోకి తెచ్చారు. అదే రోజు ఇతర అభివృద్ధి పనులకు గాను మంజూరు అయిన రూ.74.50 లక్షలతో నాటి మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రారంభించడంతో రోగుల సంఖ్య గణనీయంగా పెరుగుదల కన్పించింది. గ్రామీణ ప్రాంతాల్లోని నిర్వహిస్తున్న సబ్ సెంటర్లు అద్దె భవనాల్లోనే కొనసాగించాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో ఆశించిన స్థాయిలో ప్రజలకు వైద్య సేవలు ఇవ్వలేకపోతున్నారు.

ఇదిలా ఉండగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే కొంత మంది అధికారులు ఇష్టానుసారంగా డిప్యూటేషన్లపై కొంత మందిని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు బదిలీలు చేశారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇందుకు నిలువెత్తు నిదర్శనం వలిగొండ మండలం వెల్వర్తి పిహెచ్‌సిలో పనిచేసే ఔట్ సోర్సింగ్ ఫార్మాసిస్టును డిప్యూటేషన్‌పై ఆత్మకూర్(ఎం.) మండలానికి బదిలీ చేయడం, అక్కడ పనిచేస్తు రెగ్యులర్ ఫార్మాసిస్టును గుండాల పిహెచ్‌సికి డిప్యూటేషన్‌పై పంపడమే అధికారుల పనితీరుకు అద్దం పడుతుంది.

## గుండాలలో..

గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 8 సబ్ సెంటర్లు ఉండగా, ఏ ఒక్క సబ్ సెంటర్‌లో మహిళా హెల్త్ అసిస్టెంట్ పోస్టులు అన్ని ఖాళీ ఉండగా, రెండో ఎఎన్ఎంలతో ఏళ్ల తరబడి నుంచి వైద్య సేవలు కొనసాగుతున్నాయి. ఇక్కడ స్వీపర్, సిహెచ్ఓ, సూపర్‌వైజర్(మెయిల్) పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 8 సబ్ సెంటర్లకు సొంత భవనాలు లేకపోవడంతో అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. 2022-2023,2023-2024 ఆర్థిక సం.రాలకు సంబంధించి ఆర్థిక అభివృద్ధి నిధులు పూర్తిగా నిల్చిపోవడంతో ఆశించిన స్థాయిలో పరికరాలు కొనుగోలు చేయలేకపోతున్నారు. దీంతో ఆస్పత్రి నిర్వాహకులు పడరాని పాట్లు పడుతున్నారు. పెద్ద పడిశాల, సుద్దాల సబ్ సెంటర్లకు ఉన్న రెండు భవనాలు కూలిపోయి శిధిలావస్థలో ఉన్నాయి.

## చౌటుప్పల్ మండలంలో

చౌటుప్పల్ మండలంలో ప్రభుత్వ వైద్య సేవలు అందించేందుకు ఒక 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం, ఒక పిహెచ్‌సి, ఒక బస్తీ దావఖానా, 12 సబ్ సెంటర్లను ఏర్పాటు చేశారు.

గత ప్రభుత్వం మునుగోడు ఉప ఎన్నికల సమయంలో 30 పడకల ఆస్పత్రిని వంద పడకల సామాజిక ఆరోగ్య కేంద్రంగా మార్చి నూతన భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ప్రస్తుతం ఆ భవన నిర్మాణ పనులు వేగవంతంగా నడుస్తున్నాయి. కానీ ప్రస్తుతం ఉన్న 30 పడకల ఆస్పత్రిలో వైద్య కొరత మూలంగా రోగులకు అందించాల్సిన వైద్య సేవలు అందించలేకపోతున్నారు. 16 మంది వైద్య పోస్టులకు గాను కేవలం ఆరుగురు మాత్రమే ఇందులో ఇద్దరు కాంట్రాక్టు పద్ధతిలో తీసుకున్న వైద్యులు ఉన్నారు. ప్రస్తుతం ఆస్పత్రిలో మొత్తం 16 మంది వైద్యులకు గాను 6గురు ఉన్నారు. డెంటల్ సర్జన్, గైనకాలజిస్టు, రేడియాలజిస్టు, మత్తు వైద్యులు ఇలా మంది వైద్య పోస్టులు ఖాళీగా ఉండటంతో రోగులకు వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వ లక్ష్యం నెరవేరకపోతున్నారు. ఆస్పత్రికి వచ్చిన వైద్యులు అందుబాటులో ఉండటం లేదని వైద్య సేవలకు వచ్చిన రోగులు ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటీలోని 13వ వార్డులో బస్తీ దావఖానను ఏర్పాటు చేశారు. అక్కడ ఒక వైద్యురాలు, రోజుకు రమారమి 30 మందికి సాధారణ వైద్య సేవలు అందిస్తుంది. కాగా తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు పక్కా భవనం లేక రోగులు, ఇటు వైద్యులు, వైద్య సిబ్బంది ఇబ్బందులకు గురౌతున్నారు. దామెర గ్రామ పంచాయతీలో నారాయణపురం రోడ్డులో గత పదేళ్ల క్రితం రూ.60 లక్షలతో భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. కానీ నిధుల కొరత మూలంగా మధ్యలోనే నిర్మాణ పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. ప్రస్తుతం మరో రూ.90 లక్షలతో నిర్మాణ పనులు చేపడుతున్నారు. గతంలో స్థానిక బంగారిగడ్డ ప్రాంతంలోని పాత ఆస్పత్రి భవనంలో పిహెచ్‌సిని నిర్వహించేవారు. ఆ స్థలంలో వంద పడకల ఆస్పత్రి నిర్మాణ పనులు చేపట్టడంతో కూల్చివేతకు గురి కాగా తాత్కాలికంగా తంగడపల్లి గ్రామ పంచాయతీ భవనంలో ఏర్పాటు చేశారు. అక్కడ కనీసం మరుగుదొడ్లు లేక ఇబ్బందులకు గురౌతున్నారు. కనీసం సెలైన్ పెట్టడానికి సరిపడ గదులు లేక రోగులు ఇబ్బందులకు గురౌతున్నారు. మండల వ్యాప్తంగా తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో తంగడపల్లి, చౌటుప్పల్, లింగారెడ్డిగూడెం, లక్కారం, కొయ్యలగూడెం, మల్కాపురం, డి.నాగారం, లింగోజిగూడెం, జైకేసారం, చిన్నకొండూరు, కుంట్లగూడెం, పంతంగి గ్రామాల్లో మొత్తం 12 సబ్ సెంటర్లును ఏర్పాటు చేసి ప్రాథమిక ఆరోగ్య సేవలతో పాటు చిన్న పిల్లలకు, గర్భిణీలు, బాలింతలకు వ్యాక్సినేషన్ చేసే కార్యక్రమాలను చేపడుతున్నారు. చౌటుప్పల్‌లోని సిహెచ్‌సిలో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు 24/7 లో నెలకు 450 డయాలసిస్ చేయడం జరుగుతుంది. క్యాన్సర్ వ్యాధి గ్రస్తులకు వైద్య సేవలు అందించేందుకు సైతం పాలేటీ కేర్ క్లీనిక్‌ను ఏర్పాటు చేసి క్యాన్సర్ వ్యాధి గ్రస్తులకు చికిత్సలు అందిస్తున్నారు.

## వలిగొండ మండలంలో

వలిగొండ మండల ప్రజలకు ప్రభుత్వ వైద్యంను అందించేందుకు వలిగొండ, వర్కట్‌పల్లి, వేములకొండ, వెల్వర్తి గ్రామాల్లో నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 37 గ్రామ పంచాయతీలకు గాను సబ్‌సెంటర్లను 10 సబ్ సెంటర్లను ఏర్పాటు చేశారు. నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అన్ని హంగుళతో పక్కా భవనాలను నిర్మించారు. వలిగొండ పిహెచ్‌సి పరిధిలో మూడు సబ్ సెంటర్లు, వర్కట్‌పల్లి పరిధిలో 3 సబ్ సెంటర్లు, వేములకొండలో పరిధిలో 4 సబ్ సెంటర్లు ఉన్నాయి. వలిగొండ పిహెచ్‌సి గత ప్రభుత్వంలో 30 పడకల ఆస్పత్రిగా ప్రమోట్ చేసి జూన్ 26, 2024లో ప్రారంభించారు. కానీ కనీస మౌళిక సదుపాయాలు, వసతులను ఏర్పాటు చేయకపోవడంతో కొంత మేర రోగులు అసౌకర్యాలకు గురి కావడంతో పాత భవనంలోనే వైద్య సేవలు అందిస్తున్నారు. పాత భవనంలోకి పగలు, రాత్రులు తేడా లేకుండా పాములు, తేళ్ల లోనికి ప్రవేశించడంతో రోగులు, వైద్య సిబ్బంది భయబ్రాంతులకు గురౌతున్నారు. వాచ్‌మెన్, స్వీపర్ లేక ఆస్పత్రి ఆవరణ పడావు పడినట్లుగా చెత్తా చెదారంతో నిండిపోయింది.

### సమస్యల సుడిగుండంలో వెల్వర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం..

వలిగొండ మండలంలోని వెల్వర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సమస్యల సుడి గుండంలో కొట్టుమిట్టాడుతుంది. మౌళిక సదుపాయాలు అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్నట్లు పిహెచ్‌సిలో దుస్థితి నెలకొంది. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు 2018లో అన్ని హంగుళాలతో నూతన భవన నిర్మాణం చేపట్టారు. కొంత కాలం సవ్యంగా వైద్య సేవలు అందించారు. అంతలోనే ఏమైందో వైద్య సేవలు అందించే వైద్యులను డిప్యూటేషన్లపై, ప్రమోషన్లపై ఇతర ప్రాంతాలకు వెల్లారు. ఇక్కడ గత రెండేళ్లుగా వైద్య అధికారి లేకపోవడం.. సరిపడ వైద్యులు, సిబ్బంది లేక వైద్య సేవలు కుంటు పడ్డాయి. కనీసం స్వీపర్ లేక పడావు పడినట్లుగా నిత్యం రోగులకు దర్శనం ఇవ్వడంతో రోగులు తీవ్ర అసౌకర్యాలకు గురౌతున్నారు. ఇక్కడ స్టాఫ్ నర్సుతోనే వైద్య సేవలు అందించడంతో గత్యంతరం లేక వైద్య సేవల కోసం పట్టణాలకు వెళ్లాల్సి వస్తుంది. ఇక్కడ పస్తుతం ఎఎన్ఎంలు ఇద్దరు, సిహెచ్ఓ-1, ఫార్మసిస్టు-ఒక్కరు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఇంత పెద్ద ఆస్పత్రిలో కేవలం నలుగురు మాత్రమే వైద్య సేవలు అందించడం,బస్తి దావఖానలో పనిచేస్తున్న ఎంఎల్‌హెచ్‌పి డా॥అనూష వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ఈ ఆరోగ్య ఉప కేంద్రంలో పూర్తి స్థాయిలో వైద్యులను నియమించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## తుర్కపల్లి మండలంలో..

తుర్కపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కలదు. ఇందులో ఇద్దరు వైద్యులు పనిచేస్తున్నారు. వైద్య సదుపాయాలు మెరుగానే అందిస్తున్నారు. మొత్తం 14 మంది వైద్య సిబ్బందితో ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఆయుస్మాన్ ఆరోగ్య మందిర కేంద్రాలు నాలుగు కలవు. వెల్పుపలి, మాదాపురం, పల్లెపహాడ్, వీరారెడ్డిపల్లి గ్రామాల్లో కలవు. సబ్ సెటంర్లకు రెండు ప్రభుత్వ భవనాలు కలువ. నాలుగు సెంటర్లకు ప్రైవేటు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. మాజీ సిఎం కేసిఆర్ దత్తత తీసుకున్న వాసాలమర్రి గ్రామంలో సబ్ సెంటర్ నిర్మాణం కోసం చేపట్టిన పనులు కొనసాగుతున్నాయి. నిధులు లేక మధ్యలోనే పనులు నిల్చిపోయాయి. త్వరిత గతిన పనులు పూర్తి చేసి మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకరావాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. వేలుపల్లి గ్రామంలో సబ్ సెంటర్ నిర్మాణ పనులు సాగుతున్నాయి. తుర్కపల్లి పిహెచ్‌సికి, మాదాపురం, పల్లె పమాడ్ గ్రామాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆస్పత్రులకు మూడింటికి ఎన్‌క్యూఎఎస్ జాతీయ గుర్తింపు అవార్డులు లభించాయి. సిద్దిపేట, గజ్వేల్ యాదాద్రి జిల్లా రహదారిలో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్న దృష్టా తుర్కపల్లి పిహెచ్‌సిలో ట్రామాకేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. తుర్కపల్లి పిహెచ్‌సిలో అన్ని రకాల మందులు, వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## బొమ్మలరామారం..

బొమ్మలరామారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఏడు సబ్ సెంటర్లు పనిచేస్తున్నాయి. అన్ని ప్రభుత్వ సబ్ సెంటర్లకు పక్కా ప్రభుత్వ భవనాలు ఉండటంతో రోగులకు నిత్యం సిబ్బంది కొరత లేకుండా మెరుగైన వైద్యం అందిస్తున్నారు. మొత్తం 14 మంది ఏఎన్ఎంలు బదిలీ కాగా ప్రస్తుతం 9 మంది పనిచేస్తున్నట్లు వైద్యులు డా॥శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఆయుర్వేద వైద్య శాలలో డా॥క్రాంతి కుమార్ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. మండల కేంద్రంలోని పిహెచ్‌సిని బీబీనగర్ ఎయిమ్స్ దత్తత తీసుకోవడంతో అక్కడి నుంచి నిత్యం నలుగురు వైద్యులు, ట్రైనీ నర్సులు వచ్చి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. మిగతా రోజులు సబ్ సెంటర్లు ఉన్న కొద్ది గ్రామాలకు వెళ్లి అక్కడ వైద్య సేవలు అందిస్తున్నారు. ఆస్పత్రి నిర్వాహణ ఖర్చులు గత రెండేళ్ల నుంచి రావడం లేదని వైద్యులు తెలిపారు.

## సంస్థాన్‌నారాయణపురంలో..

సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులు ఉండాల్సి ఉండగా ఒక్కరు మాత్రవే విధులు నిర్వహిస్తున్నారు. ఒకరు కొండమడుగుకు డిప్యూటేషన్‌పై వెళ్లారు. పిహెచ్‌సి పరిధిలో మొత్తం 9 సబ్ సెంటర్లు ఉన్నాయి. ఇందులో 18 ఎఎన్ఎంలకు గాను 14 మంది పనిచేస్తున్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్, ఒక ఆయా, రెండు ఆశా వర్కర్లు ఖాళీగా ఉన్నాయి. 9 సబ్ సెంటర్లకు గాను సర్వేల్‌లో సొంత భవనం, వావిళ్లపల్లి, పుట్టపాక గ్రామాల్లో డొనేటెడ్ భవనాలు, మిగతా సెంటర్లకు పక్కా భవనాలు లేక అద్దె గదుల్లో నిర్వహిస్తున్నారు.

## బీబీనగర్‌లో సమయ పాలన పాటించని వైద్య సిబ్బంది

అనారోగ్యంతో వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు వైద్యుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సమయ పాలన పాటించకుండా తమ ఇష్టారాజ్యంగా వైద్య సిబ్బంది విధులకు హాజరు కావడంపై సర్వత్ర విమర్శలు వినిపించాయి. కొండమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మూడు సబ్ సెంటర్లు కొండమడుగు, జమీలాపేట, గూడూరు కలవు. గూడూరు, జమీలాపేట వైద్యులు ఉండగా, వీటికి పక్కా భవనాలు లేవు. కొండమడుగు, బీబీనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేదని, ప్రతి రోజు 60 నుంచి 80 మంది రోగులకు వైద్య సేవలు అందించడం జరుగతుందని డా॥యాదగిరి తెలిపారు. పిహెచ్‌సికి నూతన భవన నిర్మాణంలో ఉండడంచేత మహిళా సమాఖ్య భవనంలో ఆసప్త్రిని ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆస్పత్రి కాస్త ఇరుకుగా ఉండటంతో విధులకు ఇబ్బందిగా ఉందని తెలిపారు. ప్రసూతి సంబంధించి వారంలో రెండు రోజులు వైద్య పరీక్షలు నిర్వహిస్తూన్నామని, ప్రసూతి కోసం మాత్రం బీబీనగర్ ఎయిమ్స్‌కు సిఫార్సు చేస్తున్నట్లు తెలిపారు. బీబీనగర్ పిహెచ్‌సి పరిధిలో ఐదు సబ్ సెంటర్లు, బీబీనగర్, చిన్నరావుపల్లి, మొగ్దంపల్లి, పల్లెగూడెం, రాఘవాపురం కలువ. ఇందులో బీబీనగర్‌కు తప్పా మిగతా వాటిలో వైద్యులు ఉన్నట్లు తెలిపారు.

## రామన్నపేటలో..

రామన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసప్త్రిలో 23 మంది వైద్యులు ఉండాలి. ప్రస్తుతం కేవలం నలుగురు వైద్యులు విధులు నిర్వహిస్తున్నారు. రామన్నపేట మండంలో 9 సబ్ సెంటర్లు ఉన్నాయి. 18 మంది ఎఎన్ఎంలు పనిచేస్తున్నారు. మండల వ్యాప్తంగా మందుల కొరత ఉన్నట్లు సిబ్బంది తెలిపారు. మండంలోని వెల్లంకి, సిరిపురం, నీర్నేముల, లక్ష్మాపురం, మునిపంపుల, ఎన్నారం గ్రామాల్లో సబ్ సెంటర్లకు అద్వానంగా భవనాలు ఉన్నాయి. సొంత భవనాలను నిర్మించి మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## యాదగిరిగుట్టలో..

యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సైతం వైద్యుల కొరత వెంటాడుతుంది. ఇద్దరు వైద్యులు ఉండాల్సిన ఆస్పత్రిలో కేవలం డా॥పావని వైద్య సేవలు అందిస్తున్నారు. ఆస్పత్రిలో మరో 24 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. పిహెచ్‌సి పరిధిలో మొత్తం 9 సబ్ సెంటర్లు ఉన్నాయి. మాసాయిపేట, చోల్లేరు, చిన్నకందుకూరు గ్రామాల్లోని సబ్ సెంటర్ల భవనాల నిర్మాణాలను అర్ధంతరంగానే నిలిచిపోయాయి. మిగతా గ్రామాల్లో గ్రామ పంచాయతీల్లోనే సబ్ సెంటర్ల నిర్వాహణ జరుగుతుంది. మాసాయిపేట, గౌరాయపల్లి, చోలేరు బస్ సెంటర్లల్లో ఎఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మిగతా సబ్ సెంటర్లల్లో పూర్తి స్థాయిలో సిబ్బంది ఉన్నారు. రోగులకు సరిపడ మందులు అందుబాటులో ఉన్నట్లు వైద్యాధికారిని పావని తెలిపారు.


గుండాల మండలం సుద్దాల సబ్ సెంటర్ భవన దుస్థితి

## ఆలేరులో..

ఆలేరు మండల కేంద్రంలో 30 పడకల ఆస్పత్రి కలదు. అందులో 14 మంది వైద్యులు అవసరం ఉండగా కేవలం నలుగురు మాత్రమే విధులు నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డా॥స్వప్న రాథోడ్ తెలిపారు. ముఖ్యంగా డెంటల్, జనరల్ సర్జన్, రేడియాలేషన్ వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గర్భిణీలకు ప్రతి నెలకు 20 మంది సాదారణ ప్రసవాలు జరగుతున్నాయని తెలిపారు. పూర్తి స్థాయిలో వైద్యులు లేక ఇబ్బందులు తప్పడం లేదు. ఆస్పరతికి మరో సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు 6,ఎన్ఓ 4, ల్యాబ్ టెక్నీషియన్ 1, స్వీపర్, అటెండర్ ఒక్కోరు చొప్పున ఖాళీలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఆస్పత్రిలో రోగులకు సరిపడ మందులు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్, ఆరోగ్య మిత్ర సంరక్షకులు వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రతి నెల సుమారు 120 మంది వైద్య సేవలు పొందుతున్నారు. సిహెచ్‌సిలో భగవాన్ మహావీర్ జైన్ రిలీఫ్ పౌండేసన్ ట్రస్టు ఆధ్వర్యంలో డయాలసిస్ సెంటర్‌ను డా॥శశిధర్ నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు 30 మంది డయాలసిస్ రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఇందు కోసం 9 మంది సిబ్బంది పనిచేస్తున్నారు.

## రాజాపేటలో


రాజాపేట మండలం నమీల సింగారం హెల్త్ సెంటర్ భవనాల దుస్థితి రాజాపేట మండలంలోని ప్రజలకు అందని ప్రభుత్వ వైద్య సేవలు పోస్టులు ఖాళీలు, పాలకులు నిర్లక్ష్యం వల్ల అందని ద్రాక్షాగా మిగిలిన ప్రభుత్వ దావఖానాల సేవలు సుమారు 40 సం.రాలకు పైగా చరిత్ర కలిగిన రాజాపేట ప్రభుత్వ వైద్యశాల పూర్తి స్థాయి సేవలు రాజాపేట మండల ప్రజలకు అంత ంత మాత్రంగానే కొనసాగుతున్నాయి. అందుకు సిబ్బంది కొరత, పాలకుల నిర్లక్ష్యం ప్రధాన కారణం. జిల్లా మారుమూల మండలమైన రాజాపేటకు ప్రభుత్వ ఆసప్త్రి సేవలు ఎంతో అవసరం ఉన్నప్పటికీ అవి అందని ద్రాక్షగా మిగిలిపోయాయి. ఎన్నికల్లో పోటీ చేసే నాయకులు ఆస్పత్రి సేవలను వినియోగంలోకి తెస్తామని మామీ ఇస్తూ విస్మరించడంతో ప్రజలు ఆసహనం వ్యక్తం చేస్తున్నారు. రాజాపేట మండల కేంద్రంలో 1982లో ప్రభుత్వ వైద్యశాల ఏర్పాటు కాగా అప్పటి నుంచి ఆరు పడకలతో కూడిన ఆస్పత్రిగా ప్రభుత్వ రికార్డుల్లో వస్తూ 24 గంటల వైద్య సేవలుగా కొనసాగుతూ ముగ్గురు డాక్టరు పోస్టులకు గాను కేవలం ఒక్కరు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని ఆస్పత్రిలో ముగ్గురు స్టాఫ్ నర్సు, ఒక ఫార్మసిస్టు, ఒక ల్యాబ్ టెక్నీషియన్, నలుగురు సూపర్‌వైజర్లు, ఒక్క కమ్యూనిటి హెల్త్ ఆపీసర్, ఒక పబ్లిక్ హెల్త్ నర్సు, ఒక హెల్త్ విజిటర్, ఒక హెల్త్ ఎడ్యూకేసన్ ఆఫీసర్, ఒక మెయిల్ సూపర్‌వైజర్‌తో ఆయా, నైట్ వాచ్‌మెన్‌లు ఉండాల్సి ఉండగా పూర్తి స్థాయిలో కాంట్రాక్టు ఉద్యోగులు, మరికొన్ని ముఖ్యమైన పోస్టులు ఖాళీలు వీటితోడు కొందరు డిప్యూటేసన్‌పై ఇతర ప్రాంతాల్లో పనిచేయడం జరుగుతుంది. దాదాపు 300 మంది నిత్యం ఆసప్త్రికి ఓపి తీసుకుని వైద్య సేవలు పొందుతున్నారు. పూర్తి స్థాయిలో వైద్యులు, వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించాలని కోరుతున్నారు. రాజాపేటలో 8 సబ్ సెంటర్లు ఉన్నాయి. 4 పల్లె దావఖానాలకు డాక్టర్లు లేకపోవడంతో స్టాఫ్ నర్సులు వైద్య సేవలు అందిస్తున్నారు. రాజాపేటకు మంజూరు అయిన 108 వాహనం గ్ట ఆస్పత్రికి తరలించగా, అత్యవసర వైద్య సేవలు మండల ప్రజలకు అందుబాటులో లేకుండా పోయాయి. అవసరమైన మందులు లేకపోవడం మరో ప్రధాన సమస్య. ప్రభుత్వ వైద్యం సరిగ్గా లేకపోవడంతో ప్రైవేటు వైద్యంకు పోయి పలువురు మృతి చెందిన సంఘనలు లేకపోలేదు. ఈ విషయాలపై అధికారులు స్పందించి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


నిర్మాణంలో అసంపూర్తిగా మిగిలిపోయిన బీబీనగర్ పిహెచ్‌సి


నిర్మాణంలో ఉన్న చౌటుప్పల్ వంద పడకల ఆస్పత్రి


బీబీనగర్ : ఖాళీగా దర్శనమిచ్చిన వైద్యాధికారి కుర్చీ..


భువనగిరిలో రోగులు..



# సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, దుస్తులు అందజేయాలి

**-ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సైదానాయక్**

*మిర్యాలగూడ, జూలై 19 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ,ఎస్టి, బిసి సంక్షేమ హాస్టళ్లలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నప్పటికీ నోట్‌పుస్తకాలు, యూనిఫాం, దుప్పట్లు అందజేయకపోవడంతో విద్యార్థులు తీవ్రఇబ్బందులుపడుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర సైదానాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం పలు సమస్యలతో కూడినవినతిపత్రాన్ని తహశీల్దార్ హరిబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో ఎస్సీ 48 హాస్టళ్లలో3200 మంది విద్యార్థులు, ఎస్టీ 18 ప్రీ మెట్రిక్ హాస్టల్,13 గిరిజన ఆశ్రమ పాఠశాలలో సుమారు 5వేల మంది విద్యార్థులు, బిసి సంక్షేమ హాస్గల్స్ 25 ప్రీమెట్రిక్ హాస్టళ్లలో 2200మంది విద్యార్థులు, సుమారు 10200మంది విద్యార్థులు జిల్లా వ్యాప్తంగా ఇబ్బందులు



పడుతున్నారన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, దుస్తులు అందజేసే విధంగా కృషి చేయాలన్నా రు.లేకుంటేజిల్లా వ్యాప్తంగా తహశీల్దార్, అర్డీఓ కార్యాలయాల ఎదుట నిరాహారదీక్ష చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షు డుజగన్‌నాయక్, దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, నాయకులు మనీనాయక్, గణేష్, అరుణ్, సిపాయి, రవి,సుమాన్, హరి పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలు

**ప్రత్యేకాధికారిణి శ్రీదేవి**

*త్రిపురారం, జూలై 19 ప్రభాతవార్త*

వైద్య అరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండి పేదలకు మెరుగైన నాణ్యమైన వైద్య సేవలందించి ప్రజలకు చేరువకావాలని స్పెషల్ డిప్యూటి కలెక్టర్, మండల ప్రత్యేకాధికారి వందనపు శ్రీదేవి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక అరోగ్య కేంద్రాన్ని తహశీల్దార్ గాజుల ప్రమీలతో కలిసి అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అమె సిబ్బంది వివరాలతో పాటు వారి విధులు, అందిస్తున్న సేవలు, ప్రభుత్వ అసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు.అనంతరం అమె మాట్లాడుతూ అసుపత్రికి వచ్చే రోగులకు వైద్యారోగ్య సిబ్బంది అందుబాటులో ఉండి ఓపి సేవలు పెంచాలనివైద్యాధికారి డాక్టర్ అర్.శంకర్‌ని అదేశించారు. ప్రస్తుత వానకాలం సీజన్‌లో గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదంఉన్నందున అవసరమైన మందుల్ని అందుబాటులో ఉంచుకొని సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేస్తూ పరిసరాలవ్యక్తిగత పరిశుభ్రత, తాగునీరు కలుషితం కాకుండా క్లోరినేషన్, వాటర్ ట్యాంక్‌లను



శుభ్రం చేయడంతో పాటువీధుల్లో పారిశుద్ధ్యం లోపించకుండా, ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించి దోమల వ్యాప్తి నిరోధానికి విధిగా ఫాగింగ్ చేపట్టాలన్నారు.అనంతరం అంజనపల్లి ప్రాథమిక అరోగ్య ఉపకేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ తావునాయక్, వైద్యారోగ్య సిబ్బందిలున్నారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్, బిజెపి

*మిర్యాలగూడ, జూలై 19 ప్రభాతవార్త*



రైతు భరోసా సొమ్ము ఇవ్వకుండా రుణమాఫీ చేస్తున్నామని చెప్పి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు అరోపించారు. ఈ సందర్భంగా అయన శుక్రవారం మాట్లాడుతూ రైతులతో కలిసి పాలాభిషేకంపేరుతో సంబరాలు చేస్తున్నారని విమర్శించారు. ఒక లక్ష రుణాలకు వడ్డీ కలిసి మాఫీ చేయాల్సి ఉండగా కేవలం అసలు మాత్రమేమాఫీ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, చిలుకూరి శ్యామ్,బిజెవైఎం పట్టణ ఉపాధ్యక్ష, ప్రధానకార్యదర్శి మోదాల అశోక్, మేడి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్ల అరెస్ట్

*మిర్యాలగూడ, జూలై 19 ప్రభాతవార్త*

పేకాటస్థావరంపై అకస్మికంగా దాడి చేసి 4200ల నగదు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు మిర్యాలగూడ గ్రామీణఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం అయన మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామసమీపంలోపేకాట అడుతున్నట్లు సమాచారం మేరకు అకస్మికంగా పేకాటస్థావరంపై దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లుతెలిపారు. ఈ మేరకు ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు

# సబ్ పోస్ట్ మాస్టర్‌కు ఘనంగా సన్మానం

*గరిడేపల్లి జూలై 19 ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని సబ్ పోస్టాపీస్‌లో గత మూడు సంవత్స రాలుగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళుతున్న సబ్ పోస్టమాస్టర్ దారావత్ చందులాల్ నాయక్‌నుమండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామీణ తపాలా ఉద్యోగులు సీనియర్ ఏబిపిఎం చలిగంటి పుల్లారావు అధ్యక్షతన శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన పోస్టమాస ్టర్లు పిఏలు ప్రతాప్‌సింగ్, ఖాజావలి, రాంరెడ్డి, సిరాజుద్దీన్‌లు మాట్లాడుతూ గత మూడు సంవత్స రాలుగా చందులాల్ సబ్ పోస్ట్‌మాస్టర్‌గా మండలంలో సేవలు అందించారని తను మృదు స్వభావి, సౌమ్యుడని, కొంతకాలం అనారోగ్యపరంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ విధులను సక్రమంగా నిర్వహించేవారని కొనియాడారు. ఉద్యోగికి బదిలీలు సహజమన్నారు. ఇక్కడ నుండి గుడిబండ సబ్ పోస్టాఫీస్‌కు బదిలీపై వెళుతుండగా అక్కడకూడా విదులను సక్రమంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. వారు ఎక్కడ ఉద్యోగం చేసినా ఆయురారోగా ్యలతో ఉండాలని కోరారు. అనంతరం శాలువాలు కప్పి, పూలదండలతో సన్మానించి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో బిపిఎంలు చంద్రయ్య, తిరపయ్య, బలరాం, సంజీవ్, శ్రీయాంక, రాంబాబు, తేజ్, రమ్య, అంజయ్య, ఏబిపిఎంలు శ్రీనునాయక్, సైదులు, వనజ, కవి, శ్రీలేఖ, సంధ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

**మిర్యాలగూడ వార్త**

# పర్యావరణ పరిరక్షణకోసం శ్రద్ధగా చెట్లను పెంచాలి

*మేళ్లచెరువు జూలై 19 ప్రభాతవార్త*



మండలకే ంద్రమైన మేళ్లచెరువులో, అన్ని గ్రామాల్లో శుక్రవారం అంగన్వాడి అమ్మ మాట- అంగన్వాడి బాట కార్యక్రమాల్లో భాగంగా వన మహోత్సవ కార్య క్రమాల ను నిర్వహించి అన్ని గ్రామాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్లు దేవిశెట్టి రమణ, గుగులోతు రజిని మాట్లాడుతూ కాలుష్య నివారణ, పర్యా వరణమును పరిరక్షించేందుకు, ప్రజల ఆరోగ ్యం కొరకు సకాలంలో సరైన వర్షాలు కురిసి పాడి పంటలు పుష్కలంగా లభించడం కోసం శ్రద్ధగా మొక్కలు నాటాలని, చెట్లను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఉల్లి ప్రియాంక, శ్రీదేవి, లక్ష్మి, శ్రీవిద్య, శ్రీలత, రత్నకుమారి, వెంకటనర్స మ్మ, విక్టోరియా, విమలాదేవి, అరుణకు మారి, తిరుపతమ్మ, నాగేశ్వరి, నాగమ్మ, వీరమ ్మ, సుమతి, రమాదేవి, నాగమల్లేశ్వరి, వెంకటలక్ష్మి, సునితతోపాటు అన్ని గ్రామాల అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# ఘనంగా సహస్రనామ అర్చనలు పారాయణములు

*మేళ్లచెరువు జూలై 19 ప్రభాతవార్త*

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి వారి ఆలయంలో శుక్రవారం సందర్భంగా సహస్ర నామ అర్చనలు, పారాయణములు, అభిషేకములు, హారతులు, గుడిసేవలు, దైవ నామస్మరణ భజనలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, భానుక ిరణ్‌శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, రంగభట్టరాచా ర్యులు, వెంకటప్రసాదాచార్యులు, వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్‌లో భారీ వర్షం

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 19 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలో శు క్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. గత రెండు రోజులుగా ముసురు వానలతో చల్లబడిన హుజూర్‌నగర్ ప్రాంతం శుక్రవారంకురిసిన వర్షంతో ఈ ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ప్రారంభమైన నేపధ్యంలో వర్షాలు సమృద్ధిగా కురవడం వల్ల వరినాట్లు ముమ్మరంగా కొనసాగే అవకాశం ఉంది. వేసవిలో వర్షాలు లేక అడుగంటిపోయిన భూగర్భ జలాలు రెండు, మూడు రోజుల నుండి కురుస్తున ్న వర్షాల వల్ల పెరిగాయి. అలాగే కృష్ణా ఎడమకాలువ నీటిని కూడా అధికారులు విడుదల చేయడంతో రైతులు వ్యవసాయ పనులను ముమ్మరం చేయనున్నారు.

## రాజమాత ఫౌండేషన్‌కు దక్కిన అరుదైన గౌరవం

*మోత్కూర్,ప్రభాతవార్త:*



మండలంలోని పాటిమట్లకు చెందిన రాజ మాత ఫౌండేషన్ నిర్వాహకులు అటు హైదరాబాద్ కేంద్రంగా, ఇటు మోత్కూర్ మండల కేంద్రంగా చేపడుతున్న అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా శుక్రవారం నేషన్ హ్యూమన్ కౌన్సిల్ వారు చేతుల మీదుగా ప్రెస్ క్లబ్ ఆఫన ఇండియా ఢిల్లీలో ఇన్‌స్పైరింగ్ యూత్ ఆఫ్ ఇండియా అవార్డును రాజమత ఫౌండేన్ ఫౌండర్ ఉదయ్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మనోజ్ రెడ్డి, శ్రీనివాష్ రెడ్డి, రాజేష్‌లు అందుకున్నారు.

## ఆరుట్ల దంపతుల సేవలు అమోఘం

### వారి చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

రాజాపేట ప్రభాతవార్త:

తెలంగాణ పోరాటంలో ఆరుట్ల దంపతులైన ఆరుట్ల కమలాదేవి, ఆరుట్ల రామచంద్రారెడ్డి నిర్వహించినటువంటి పాత్ర గణనీయమైందని, వారి చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని, కోడలు ఆరుట్ల సుశీల దేవి చేస్తున్న సేవలు వెలకట్టలేనివని మునగోడు మాజీ శాసనసభ్యులు, సీపీఐ కార్యవర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం రాజాపేట మీనాక్షి ఫంక్షన్ హాల్‌లో డాక్టర్ ఆరుట్ల కమలాదేవి రామచంద్ర రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ల కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఫౌండేషన్ అధ్యక్షురాలు ఆరుట్ల సుశీల దేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్ సభ్యులు విహారి కృష్ణ, సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, సీపీఐ సీనియర్ సభ్యులు రాజయ్య, సత్యనారాయణ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్, సీపీఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు సట్టు తిరుమలేష తదితరులు పాల్గొని ఆరుట్ల ఫౌండేషన్ సేవలను కొనియాడారు.



ఈ సందర్భంగా దాదాపు 450 మందికి ఎంబ్రాయిడరీ కుట్టు మిషన్‌లో కంప్యూటర్ రంగాల్లో శిక్షణ పొందిన వారికి శిక్షణ ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాఖ్యాతగా డాక్టర్ పోరెడ్డి రంగయ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమం చివరిలో మహిళలు చేసినటువంటి నృత్యాలు అలరించాయి. అంతకుముందు ఆరుట్ల దంపతులు ఆయిన రమచంద్రారెడ్డి కమలాదేవి చిత్రపటాల ముందు జ్యోతి ప్రజ్వలన చేసి పూలమలాలు వేసి నివాళులు అర్పించారు. వారి ఆశయ సాధనలో భాగస్వామ్యం అవుతామంటూ నినదించారు. ఆరుట్ల సుశీల దేవి చేస్తున్న సేవ కార్యక్రమాల పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్ శాలువాతో సత్కరించారు.




## పీహెచ్‌సీ డాక్టర్‌ను సన్మానించిన గ్రామీణ వైద్యులు



తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంలోని పీహెచ్‌సీ డాక్టర్ సుధీర్ రెడ్డికి జిల్లా స్థాయి ఉత్తమ డాక్టర్ అవార్డు రావడంతో ఆయనను శుక్రవారం గ్రామీణ వైద్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, ఆయుష్ అనుభవ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, ప్రధాన కార్యదర్శి దుగ్యాల రవికుమార్, ఉపాధ్యక్షుడు కసిరబోయిన బాలయ్య, గ్రామీణ వైద్యులు బొమ్మెర్ల శ్రీనివాస్, ప్రకాష్ నాయక్, డాక్టర్ శ్రీవాత్సవ్, సిహెచ్ఓ. రాజయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జ్యోతి రావు పూలే పాఠశాలలో వైద్య శిబిరం, అవగాహన కార్యక్రమం

తిరుమలగిరి ప్రభాతవార్త:



తిరుమలగిరి మునిసిపాలిటీ పరిధిలోని మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాల యందు ఆరోగ్య మేళ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు డాక్టర్ మల్లెల వందన ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. తదుపరి సీజనల్‌గా వచ్చే వ్యాధుల గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కీటక జనిత వ్యాధులు గురించి, కలుషితమైన ఆహారం, నీళ్ల ద్వారా వచ్చే వ్యాధులు, గాలి ద్వారా వచ్చే వ్యాధులు, పాము కాటుకు గురైతే తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం ప్రయోగాత్మకంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ. మాలోతు బిచ్చు నాయక్, సూపర్ వైజర్ స్వరూప కుమారి, ప్రిన్సిపాల్ సునీత, నరసింహా రెడ్డి, విజయ్, రమాదేవి, స్రవంతి, ఆశ కార్యకర్తలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అకడమిక్ సప్త యోగ

తిరుమలగిరి ప్రభాతవార్త:



తిరుమలగిరి మండలంలోని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ అనంతారంలో శుక్రవారం ప్రొఫెసర్ టీ.వెంకట రాజయ్య అంతర్జాతీయ యోగా మాస్టర్, తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ విద్యార్థులకు యోగ, వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వేముల బాలరాజు అధ్యక్షత వహించారు. యోగ అవగాహన తరగతిలో భాగంగా విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెంపొందించుకొనుటకు కావలసిన సప్త ప్రాణయామం, శిరో ప్రాణయామం, హృదయ ప్రాణయామం మొదలగు వివిధ రకాల యోగా పద్ధతులను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు నేర్పించారు. ఈ కార్యక్రమంలో యోగా ట్రైనర్ డాక్టర్ ముత్తయ్య, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. యోగా వలన విద్యార్థులలో జ్ఞాపకశక్తి పెంపొందించుకోవచ్చునని, వివిధ రకాల వ్యాధుల నుండి దూరంగా ఉండవచ్చునని, కావున ప్రతిరోజు ప్రాణాయామ పద్ధతులను అవలంబించాలని అంతర్జాతీయ యోగా బాగా ట్రైనర్ ఆచార్య టి.వెంకట రాజయ్య విద్యార్థులను, ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన శ్రీవాణి విద్యార్థిని

నేరేడుచర్ల జూలై 19 ప్రభాతవార్త




నేరేడుచర్ల శ్రీవాణి పాఠశాలకు చెందిన చందా లక్ష్మి ప్రియ 2024 సంవత్సరం బాసర త్రిబుల్ ఐటిలో సీటు సాధించినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ కొణతం సీ తారాంరెడ్డి శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో చదువుకుంటూ కార్పోరేట్ పాఠశాలకు దీటుగా 10వ తరగతిలో 10 జిపిఎ సాధించింది. కష్టపడి చదివి బాసరలో సీటు సాధించడం అభినందనీయమన్నారు.

## మంచి సూక్తులు జీవితాన్ని సన్మార్గంలో నడుపుతాయి

నార్కట్‌పల్లి, జూలై 19 ప్రభాతవార్త

మంచి నడవడిక వైపు మార్గం చూపి ఒచే మంచి సూక్తులు మన జీవితాన్ని సన్మార్గంలో నడపగలవని నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దునుక రాములు, 1988-89 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. శుక్రవారం తమ పూర్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఏదో ఒక రకంగా తమ వంతుగా వారికి సహాయపడాలన్న సంకల్పంతో పాఠశాలలోని అన్ని తరగతి గదులకు గదికి ఆరు చొప్పున మొత్తం 60 సూక్తుల బోర్డులను శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దునుక రాములు మ రియు విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దాసరి శ్రీరాములు, బి.భిక్షమాచారి, అర్వం శ్రీనివాసులు, గంజి శ్రీనివాసులు, గోసుల వెంకటేశం, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రమాదకరంగా ఉన్న బ్రిడ్జిపై నూతన బ్రిడ్జి నిర్మించాలి

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని వర్కట్ పల్లి గ్రామంలో శుక్రవారం సీపీఎం పోరుబాటలో భాగంగా గ్రామంలో సర్వే నిర్వహించగా గ్రామంలో ధర్మారెడ్డిపల్లి కాల్వకు అనుసంధానంగా ఉన్న బ్రిడ్జిపై తాత్కాలిక మరమ్మతులు చేపట్టి వెంటనే నూతన బ్రిడ్జిని నిర్మాణం చేయాలని, గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాముకాటు, కుక్కకాటుకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం శాఖ కార్యదర్శి మెట్టు రవీందర్ రెడ్డి, సీపీఎం సీనియర్ నాయకులు గూడూరు బుచ్చిరెడ్డి, చేగురి నరసింహా, రొండి మల్లేశం, గోగు కిష్టయ్య, చేగురి రాములు, రైతులు మీసాల మల్లయ్య, ఏర్పుల అశోక్, మీసాల రవీందర్, రొండి ఐలయ్య, బంగారు నర్సింహా, పల్లెర్ల శ్రీకాంత్, మీసాల శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేట ఎస్ఐ నాగుల ఉపేందర్ యాదవ్‌కు సన్మానం

### -శ్రీ స్వామివారి అభిషేక లడ్డు ప్రసాదం అందజేత

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాగుల ఉపేందర్ యాదవ్‌ను శుక్రవారం పలువురు శాలువా పూలమాలలతో సత్కరించారు. ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సంధిల బాలరాజు, దాత గ్రామ ప్రముఖులు మంచాల భద్రయ్యలు యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి శేష వస్త్రంతో సత్కారం చేసి శ్రీ స్వామివారి అభిషేక లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సంతోషం వ్యక్తం చేశారు.



# రఘునాధపురంలో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌చే ఉచిత మెగా వైద్య శిబిరం



*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య బృందంచే ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఇటి ఉచిత మెడికల్ క్యాంపులో షుగర్, బిపి, మోకాలు నొప్పులు, కీళ్ల నొప్పులు, కంటి వ్యాధులు, చెవి, ముక్కు, దంత పరీక్షలు, రక్త పరీక్షలు, పేషెంట్లకు అవసరమైన వివిధ రకాల పరీక్షలు చేసారు. ఈ క్యాంపులో 200 మందికిపైగా పాల్గొని వారికి సంబంధించిన వైద్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా పంపిణీ చేసిన మందులను తీసుకున్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఓబులా రెడ్డి మాట్లాడుతూ.. ఆపరేషన్ చేయించుకునే వారిని హాస్పిటల్ వారు పేషెంట్లను ఉచితంగా బస్సులో తీసుకపోయి వారికి అవసరమైన ఆపరేషన్‌లు చేయించి ఉచిత భోజన సౌకర్యంతో పాటు మళ్లీ బస్సులో వారిని తీసుకురావడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సదవకాశాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్య బృందం, రఘునాధపురం మాజీ సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్, శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ వెంకటయ్య, కార్యనిర్వాహక అధ్యక్షులు బింగి సుదర్శన్, ఉపాధ్యక్షులు బల్ల నరహరి, చేన్న నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## సర్వీస్ రోడ్ ఏర్పాటు చేయాలి

### -ఎంపీ చామలను కోరిన ప్రమోద్ కుమార్

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో గల కేంద్రీయ విద్యాలయం వద్దకు సర్వీస్ రోడ్ ఏర్పాటు కొరకు చర్యలు తీసుకోవాలని కోరుతూ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ శుక్రవారం భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి కలెక్టరేట్ వద్ద మెమొరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి స్టాన్లీ, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పాముకుంటలో కాంగ్రెస్ నాయకుడు రంగ నరేష్ గౌడ్ సాయం

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం పాముకుంట గ్రామంలో మరణించిన వెంకపురం పుష్ప కుటుంబానికి మండల కాంగ్రెస్ నాయకులు రంగ నరేష్ గౌడ్ 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తిని పాండు, యూత్ అధ్యక్షుడు షరీఫ్ గుమ్షల్, గణేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో పాడి గేదలు మృతి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

భువనగిరి పట్టణంలోని స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీ వెనుక భాగంలో శుక్రవారం కట్ల యాదగిరికి చెందిన 3 పాడి గేదెలు విద్యుత్ షాక్‌తో మృతి చెందిన సంఘటన వివరాలు ఇలా.. బాధితుడు కట్ల యాదగిరి మాట్లాడుతూ.. రోజు మాదిరిగానే గేదెలను మేపుతుండగా విద్యుత్ తీగలు తెగిపడి ఉండటంతో గడ్డిమేస్తున్న సమయంలో పాడి గేదెలకు విద్యుత్ షాక్ తగిలి మృత్యువాత పడ్డాయని, సుమారు వాటి విలువ మూడు లక్షల వరకు ఉంటుందని, అధికారులు నిర్లక్ష్యం వల్ల ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. విద్యుత్ అధికారులు, ప్రభుత్వం బాధ్యత వహించి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## వడపర్తిలో తాగునీటి సమస్య పరిష్కారం

### -బావిలో పూడికతీత పనులు ప్రారంభం

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



మండలంలోని వడపర్తి గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తడంతో గ్రామ మాజీ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో శుక్రవారం గ్రామంలోని బావి పూడికతీత పనులు ప్రారంభించారు. ప్రజలకు నీటి సమస్య ఏర్పడడంతో విషయాన్ని గ్రామస్తులు మాజీ సర్పంచ్ దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన మాజీ సర్పంచ్ స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి వెంటనే గ్రామంలో నీటి సమస్యల మరల తలెత్తకుండా ఉండాలి బావి పూడిక తీత పనులను ప్రారంభించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్ర మహేష్, ముదుగుల ఆనంద్, జూపల్లి నరేష్, మెడబోయిన చింటూ, ఆంజనేయులు, శ్రీశైలం, తుమ్మల లక్ష్మణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి ఆలయంలో అమ్మవారికి ఉంజల్ సేవా

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాల్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకిపై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు, డోలు వాయిద్యాలు, మేళతాళాలతో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. అద్దాల మండపములో శుక్రవారం పురస్కరించుకొని ఆలయ అర్చకులు ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

## వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన మామీ మేరకు రైతుల రుణమాఫీ

*మోటకొండూర్ ప్రభాతవార్త:*



మోటకొండూర్ బావి భారత ప్రదాని రాహుల్ గాంధీ వరంగల్‌లో రైతు డిక్లరేషన్ సందర్భంగా ఇచ్చిన 2 లక్షల రుణమాఫీలో భాగంగా గురువారం లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేయడం పట్ల మండల కేంద్రంలో అంబేద్కర్ చేరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య, మండల పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం బానసంచా పేల్చి ఘనంగా సబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సిరబోయిన మల్లేష్ యాదవ్, వంగాల మల్లేష్ గౌడ్, మల్కయ్య, శ్రీనివాస్, రేగు శ్రీనివాస్, రేగు చంద్రశేఖర్, భువనగిరి ఎల్లయ్య, భూమండ్ల లక్ష్మయ్య, జాంపాల నాగచందర్, భూమండ్ల బంగారి, రేగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ కుటుంబం సభ్యులను పరామర్శించిన కంచర్ల రామకృష్ణా రెడ్డి

*గుండాల ప్రభాతవార్త:*



ఇటీవల గుండెపోటుతో చనిపోయిన మాజీ ఎంపీపీ తాంద్ర అమరావతి కుటుంబ సభ్యులను మరిపడిగ గ్రామంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణరెడ్డి పరామర్శించారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణరెడ్డి, ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ యువజన విభాగం సెక్రెటరీ జనరల్ అన్నెపర్తి బిక్షం, మరిపడిగ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అనంతుల శేఖర్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## గొడ్డలితో దాడి చేసి గాయపరచిన వ్యక్తిపై కేసు నమోదు

*గుండాల ప్రభాతవార్త:*



మండలంలోని వస్తాకొండూరు గ్రామంలో శుక్రవారం ఉదయం ఇరువర్గాలు దాడి చేసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుల చేసినట్లు ఎస్సై జి.సైదులు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం వస్తాకొండూర్ గ్రామానికి చెందిన సూరారపు ఎల్లమ్మకు చెందిన డప్పు చంద్రయ్య తీసుకపోయి పీర్ల పండుగ రోజు పగుల కొట్టడంతో ఇద్దరు గొడవ పడుతూ ఉండగా ఎల్లమ్మ మరిది కొడుకు అయిన సూరారపు సురేష్ అలియాస్ సుధాకర్ మధ్యలో వచ్చి ఆడమనిషితో గొడవ ఎందుకు అని సర్దు చెప్పబోగా ఆవేశానికి లోనైనా చెట్టిపల్లి చంద్రయ్య ఇంట్లోకి వెళ్లి తన మేకలకు మండ కొట్టే గొడ్డలితో సుధాకర్‌పై దాడి చేశారు. అక్కడే నిలుచున్న ఒక మహిళ చేతులోకి కర్ర తీసుకొని చంద్రయ్యపై దాడి చేశారు. ఇరు వర్గాలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని ఇద్దరిని ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు ఎస్ఐ జి.సైదులు తెలిపారు.

# ప్రణాళిక బద్ధంగా నేరేడుచర్ల మున్సిపాల్టీ అభివృద్ధి

### కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ ప్రకాష్

*నేరేడుచర్ల జూలై 19 ప్రభాతవార్త*





నేరేడుచర్ల మున్సిపాల్టీలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో 2024-25 సంవత్సరానికి సంబంధించిన పనుల ఆమోదం కొరకు ఏర్పాటు చేసిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడారు. నేరేడుచర్ల మున్సిపాల్టీలో పలు సమస్యల పరిష్కారం కొరకు రూ.49 లక్షల అభివృద్ధి పనులు చేపటే ్టందుకు సభ్యుల నుండి ప్రతిపాదనలు వచ్చాయని ఆమోదం కూడా లభించిందన్నారు. ఈ పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు కోరుతూ నివేదికలు పంపుతున్నట్లు తెలిపారు. గతంలో మంజూరైన రూ.15 కోట్ల పనులు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జోక్యంతో నిధులు విడుదల అయ్యాయని పనులు పురోగతిలో ఉనా ్నయన్నారు. త్వరగా పనులు పూర్తి చేసేందుకు అధికారులు సహకరించాలన్నారు. మున్సిపాల్టీలోని అన్ని వార్డుల్లో సిసి డ్రైనేజీలు, సిసి రహదారులు నిరి ్మస్తామన్నారు. నేరేడుచర్ల మున్సిపాల్టీ అభివృద్ధి కొరకు అవసరమైన పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి నివేదికలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళితే పరిష్కరించేందుకు నిధులు మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారని కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొణతం చినవెంకటరెడ్డి సభలో వెల్లడించారు. అంతకు ముందు నేరేడుచర్ల మున్సిపాల్టీలో నెలకొన్న సమస్యలపై 15వ వార్డులో మంచినీటి సరఫరాకై గతంలో వేసిన పైపులైన్లు ఫ్లోరిన్ పూడికతో పేరుకుపోయి మంచినీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ వార్డు కౌన్సిలర్ కుంకు సులోచన శ్రీనివాసరావు సభ దృష్టికి తీసుకురాగా నూతన పైపు లైన్ల నిర్మాణం కొరకు ప్రతిపాదనలు పంపామని చైర్మన్ ప్రకాష్ తెలిపారు. 2వ వార్డులోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంచినీటి టా ్యంకులోకి నీరు సరఫరా స క్రమంగా జరగడం లేదని ఆ వార్డు కౌన్సిలర్ రణపంగ నాగయ్య సూచించగా నేరేడుచర్ల మున్సిపాల్టీలో 16 లక్షల లీటర్ల మంచినీటి సరఫరా జరగాల్సి ఉండగా 10 లక్షలు సరఫరా మాత్రమే అవుతున్నాయని త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఏఈ శ్రీనాథ్ వెల్లడించారు. రాజీవ్‌నగర్ నుండి శివాలయం బజారులో వీది దీపాల ఏర్పాటుకు నూతనంగా విద్యుత్ లైన్ నిర్మించాలని 4వ వార్డు కౌన్సిలర్ లింగం బాషా కోరారు. పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు పెంచాలని, సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరగా ప్రభుత్వ నిబంధనల మేరకు వేతనాలు చెల్లిసు ్తన్నామని పెంచే అధికారం తమకు లేదని, హాజరు కాని అధికారులపై చర్యలకు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని మున్సిపల్ కౌన్సిలర్ అశోక్‌రెడ్డి తెలిపారు. వన మహోత్సవంను పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి, కొణతం చినవెంకటరెడ్డి, రణపంగ నాగయ్య, కొదమగుండ్ల సరిత, కుంకు సులోచన, వేమూరినాగవేణి, అమరారపు లలిత భరత్, బాషా, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, తాళ్లూరి సాయి, షేక్ షహనాజ్, మున్సిపల్ కౌన్సిలర్ అశోక్‌రెడ్డి, టౌన్‌ప్లానింగ్ అధికారి సోమయ్య, ఏఈ స్వాతి, ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్, అకౌంటెంట్ శారద తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం ఎర్రజెండాతోనే సాధ్యం

### సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

*నేరేడుచర్ల జూలై 19 ప్రభాతవార్త*




ఎర్రజెండాతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల పట్టణంలో జరిగిన ఉమ్మడి మండలాల కౌన్సిల్ సమావేశానికి ముఖ ్య అతిథిగా హాజరై ాట్లాడారు. ఆర్థిక అసమానతలు లేని తన, మన స్వార్థంలేని ఒక నూతన సమాజం నిర్మించాలన్నదే కమ్యూనిజం పార్టీ లక్ష్యం అన్నారు. ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న అనేక ఫలాలు పేద ప్రజల దరిచేరకుండానే బూర్జువా పార్టీల నేతలు తన్నుకుపోతున్నా రన్నారు. దేశ సంపద కేవలం 10 శాతం మంది వద్దనే ఉందని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం పెట్టుబడిదారులకు తొత్తులుగా మారుతూ దేశ సంపదను మొత్తం వారికి కట్టబెడుతూ కార్పోరేట్ శక్తులకు దారపోస్తుందన్నారు. దేశ ప్రజలందరికీ ఉచిత విద్య, వైద్యం, నా ్యయం కావాలంటే ఎర్రజెండా నాయకత్వంలోకి యువత రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాల ధనుంజయనాయుడు, మండల, పట్టణకార్యదర్శులు యల్లబోయిన సింహాద్రి, కత్తి శ్రీనివాసరెడ్డి, మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, నాయకులు భాస్కర్, గోవింద్, అంజయ్య, అశోక్, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, నరసమ్మ, మంగ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న డిఏలను మంజూరు చేయాలి

### యుటిఎఫ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్

*నేరేడుచర్ల జూలై 19 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను మంజూరు చేయాలని టిఎస్ యుటిఎఫ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమా ర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని యుటిఎఫ్ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఆర్సీని వెంటనే అమలు చేయాలని, సిపిఎస్ విధానం రద్దు చేయాలన్నారు. జివో.317 ద్వారా ఉత్పన్నమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లెఫ్ట్ ఓవర్ వెకెన్సీని త్వరగా ప్రమోషన్స్ ఇవ్వాలన్నారు. పాఠశాలలో స్కావెంజర్‌ను నియమించాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు వై.కృష్ణయ్య, నరసింహారావు, వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, వెంకట నర్సయ ్య, శీనయ్య, యాదగిరి, అక్కయ్యబాబు తదితరులు పాల్గొన్నారు.







# నేడు జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాక

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 19 ప్రభాతవార్త*

సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్‌రెడ్డి శనివారం స్థానిక న్యాయస్థానానికి రానున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి శుక్రవారంఒక ప్రకటన ద్వారా తెలిపారు. హుజూర్‌నగర్‌కు నూతనంగా మంజూరైన అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించి అనంతరం తెలంగాణ ప్రభుత్వం న్యాయస్థానాల సముదాయ, న్యాయమూర్తుల గృహ సముదాయాల నిర్మాణాలకు గాను కేటాయించిన స్థలాన్ని స్థానిక సీనియర్ సివిల్ జడ్జిజిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్‌లతో కలిసి పరిశీలిస్తారని ఆయన తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు చేపట్టినతర్వాత మొదటిసారిగా హుజూర్‌నగర్‌కు వస్తున్న సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తికి సన్మాన కార్యక్రమం నిర్వహించనున ్నట్లు తెలిపారు. న్యాయవాదులందరు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరారు.

# రైతు సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

*హుజూర్‌నగర్‌రూరల్ జూలై 19 ప్రభాతవార్త*



రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్‌లు అన్నారు. శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేయడంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ మాచారం, కరక్కాయలగూడెం, గోపాలపురం, మర్రిగూడెం గ్రామాల రైతులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో దొంగరి సత్యనారాయణ, మచ్చ వెంకటేశ్వర్లు, ఎరగాని భిక్షం, గడ్డం నాగయ్య, ప్రభాకర్, బ్రహ్మం, నాగసైదులు, గురవయ్య, రాములు, నాగరాజు, సైదులు, నర్సింహ, వీరయ ్య, వెంకటనారాయణ, నాగయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 19 ప్రభాతవార్త*



పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్‌లను వెంటనే ప్రభుత్వం విడుదలచేయాలని పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి ఎన్.చందర్‌రావు అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పిడిఎస్‌యు కాలేజీ కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత మూడేళ్లుగా విద్యార్థులకు ఫీజు బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం చెల్లించే స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్‌పైనే ఆధారపడి విద్యనభ్యసిస్తున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు బకాయిలు చెలి ్లంచాలని, లేనిపక్షంలో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో రాష్ట్రవా ్యప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉదయ్, లోకేష్, పృథ్విసాయి, శరణ్, ఆదిత్య, రాకేష్ పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**తిరుమలగిరి (సాగర్), జూలై 16, ప్రభాతవార్త:**

విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరె రమేష్ అన్నారు. శుక్రవారం తిరుమలగిరి (సాగర్) మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు 250 మంది విద్యార్థులతో ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న బకాయిలను, మెస్ కాస్మోటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలన్నారు. పేద విద్యార్థులు చదువుతున్న ఎస్టీ, బీసీ, కస్తూర్బా పాఠశాలల విద్యార్థులకు పెరుగుతున్న ధరలకనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తిరుమలగిరి మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బాగాంధీ పాఠశాలకు సొంత భవనం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సొంత భవనం కడుతున్నామని చెబుతూ మూడు సంవత్సరాలుగా కాలయాపన చేస్తున్నారన్నారు. బీసీ బాయ్స్ హాస్టల్‌కి సొంత భవనం లేక అద్దె భవనంలో ఇరుకు గదుల్లో



ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించాలని, అధిక బడ్జెట్ కేటాయించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వల్లపు బ్రహ్మం, కాష్మోళ్ల శివ, పసుపులేటి నితిన్, మోహన్, గౌతమ్ తదితరులు ఉన్నారు.

# అమ్మ మాట-అంగన్‌వాడీ బాట ర్యాలీ

**నాగారం 19 ప్రభాతవార్త**

నాగారం మండల పరిధిలోని ఈటూరు అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల నమోదు సంఖ్యను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అమ్మ మాట-అంగన్‌వాడీ బాట స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామంలో అంగన్‌వాడీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి రెండున్నర నుంచి 5 ఏళ్ల వయసు లోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రదానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించి వారి



ఆరోగ్యం, విద్యపై దృష్టి సారించాలని గ్రామీణ స్థాయి విద్యను బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగు మహేష్, ఒకటవ అంగన్‌వాడీ టీచర్ శివజ్యోతి, సోమక్క, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**నాగారం 19 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆర్ఎంపి, పిఎంపి వైద్యులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ఇస్తామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం నాగారం మండల ఆర్ఎంపి, పిఎంపి సంఘం ఆధ్వర్యంలో సిఎం చిత్రపటానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామెల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆర్ఎంపి, పిఎంపిల సంఘం జోనల్ అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యులను గుర్తించి గ్రామాల్లో ఉన్న పేదవారికి వైద్య సహాయాలు అందేలాగా ఆర్ఎంపిలకు శిక్షణ ఇచ్చి ఉపయోగించుకోవాలని ఆలోచించడం గొప్ప విషయం అని అన్నారు. ఆర్ఎంపిలు గ్రామాలో ఉనికిని కోల్పోతున్న సమయంలో ప్రభుత్వ నిర్ణయం ఎంతో ఊరటనిచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి పిఎంపిల సంఘం నాగారం మండల అధ్యక్షులు తీగుళ్ల ప్రశాంత్,



మండల ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి వెంకన్న, వెంకటేశ్వర్లు, నాగేష్, లక్ష్మణ్, ఉపేందర్, మహేష్, రమేష్, రవి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

**తిరుమలగిరి ప్రభాతవార్త:**

తిరుమలగిరి మండలంలో ఉపాధ్యాయ బదిలీ, ప్రమోషన్‌లలో భాగంగా ఇతర పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులను జి.ఆనంద్ భాస్కర్, రవి, మహేష్, సున్నోజు సోమయ్య, లక్ష్మణ్ నాయక్‌లను జెడ్పీహెచ్ఎస్ గుండెపురి గెజిటెడ్ ప్రధానోపాయేని పద్మ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుల సేవ అద్భుతం అని, ముఖ్యంగా జి.ఆనంద భాస్కర్ మా పాఠశాలలో గత 4 సంవత్సరాలుగా డిప్యుటేషన్‌పై హిందీ సబ్జెక్టు బోధించి హిందీలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం, మా పాఠశాలలో పదవ తరగతి రిసల్ట్‌లల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడంలో వారి కృషి అమోఘం అని, మా పాఠశాల విద్యార్థులకు భోజన ప్లేటెట్లు, గ్లాస్‌లు, సుమారు 5వేల రూపాలతో ఉచితంగా విద్యార్థులకు బహుకరించడం, రాగి జావ కొరకు స్టీల్ గ్లాసులు, వాటర్ బాటిల్స్ అందించడం, పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పరీక్షా ప్యాడ్‌లు అందించడం వంటి అనేక సమాజిక కార్యక్రమాలు నిర్వహించి భవిష్యత్ తరాల ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అదే కాకుండా 2024-2025 విద్యా సంవత్సరంలో 6 గురు విద్యార్థులకు సాంఘిక సంక్షేమ(గురుకుల సంస్థలలో) సీటు సాధించడంలో ఈయన కృషి వెలకట్ట లేనిదాని కొనియాడారు. తరువాత



విద్యార్థులు మాటలాడుతూ ఆనంద భాస్కర్ టీచర్ హిందీ బోధనలో పాటు మాకు మంచి విషయాలు చెపుతూ, నైతిన విలవలు, మనో ధైర్యం నిచ్చేవారని, గేమ్స్‌లో, చదువులో మా పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మా ఉన్నతికి మాకు అండగా ఉండేవారని, అలాంటి ఉపాధ్యాయుడు మా నుండి వెళ్లిపోవడం బాధగా ఉందని కన్నీళ్ల పర్యంతం అయ్యారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

## తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# ఎస్సారెస్పీకి నీటిని విడుదల చేయాలి

**నాగారం 19 ప్రభాతవార్త**



ఎస్సారెస్పీకి నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని అంబేద్కర్ ఆర్ట్స్ అసోషియేషన్ జిల్లా ప్రధాన కార్య దర్శి పేరాల వెంకటేష్ పత్రికా ప్రకటనలో తెలిపారు. వర్షాకాలంలో వర్షాలు అనుకున్న స్థాయిలో పడకపోవడంతో రైతులు ఎస్సారెస్పీ కాలువ నీళ్లపైన ఆధారపడాల్సి వస్తుందని అన్నారు. ఎస్సారెస్పీ నీటి విడుదల విషయంలో జాప్యం చేస్తే రైతులు ఒక సీజన్ పంటలు నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. బోర్లు బావుల నీటిమట్టం తగ్గి పోవడంతో సాగు కష్టంగా మారిందని రైతులు ఆందోళన చెందుతునన్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఎస్సారెస్పీకి నీటి విడుదల చేసి మండల రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

# డిఈఓ ఆకస్మిక తనిఖీ

**నాగారం 19 ప్రభాతవార్త**



నాగారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను శుక్రవారం డిఈఓ అశోక్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. మరుగుదొడ్లు శిథిలావస్థలో ఉన్నాయని ప్రదానోపాధ్యాయులు విన్నవించగా కొత్తవి మంజూరు చేయిస్తామన్నారు. పాఠశాలలో మొక్కలను పెంపొందించి సంరక్షించాలన్నారు. ఆయన వెంట ప్రదానోపాధ్యాయులు రాందాస్ నాయక్, భాస్కర్, రెసీనా, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# దత్తప్పగూడెం గ్రామ సమస్యలు పరిష్కరించాలి: సీపీఎం

**మోత్కూర్,ప్రభాతవార్త:**

దత్తప్పగూడెం గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ పోరుబాటలో భాగంగా శుక్రవారం దత్తప్పగూడెం గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పలు అవార్డులను పరిశీలించి, ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మామిడి కృష్ణా, దడిపల్లి ప్రభాకర్, గొలుసుల విజయ్, నిరటి అబ్బయ్య, గొలుసుల మల్లయ్య, డాక్టర్ స్వప్న, కొంపల్లి గంగయ్య, పిట్టల చంద్రయ్య, గొలుసుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# రైతుల్లో ఆనందం

..రుణమాఫీతో సంబరాలు జరుపుకుంటున్న రైతులు

..రైతును రాజును చేయడం కాంగ్రెస్‌కే సాధ్యం

..ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి,19జులై,ప్రభాతవార్త:**

రైతుల్లో ఆనందం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అని దేశంలో ఎన్నడూ లేనివిదంగా రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తుందని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో రైతు రుణమాఫీ సంబరాల విజయోత్సవ ర్యాలీ కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.సాయిబాబా దేవాలయంనుండి రైతు వేదిక వరకు ఎడ్లబండ్లు,ట్రాక్టర్‌లతో బాణా సంచా కాలుస్తూ భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అధికారులు పార్టీ నాయకులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. రైతు వేదిక ముందు 75వ వన మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 2022 వరంగల్ డిక్లరేషన్‌లో నిర్వహించిన సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన రూ.2లక్షల రుణమాఫీ హామీని నెరవేర్చారని ఇది దేశ చరిత్రలో నిలిచిపోతుందన్నారు.రైతుల సంబరాలు అంబరాన్నంటేలా నిర్వహించుకుంటున్నారని తెలిపారు.లక్షలాదిమంది రైతులకు వ్యవసాయంపై భరోసా కల్పించిందన్నారు.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీల్లో 5 అమలు చేస్తున్నామని ,రైతు రుణమాఫీతో దేశం



మొత్తం తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తుందన్నారు.ఈ రుణమాఫీతో రైతుల్లో వ్యవసాయంపై మరింత ఆసక్తి పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి శ్రావణ కుమారి,పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు,పిఏసిఎస్ సిబ్బంది, ఎంపిపి భవాని పవన్‌కుమార్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, మాజి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి,దొంతం సంజీవరెడ్డి, సిరాజ్‌ఖాన్, కొర్ర రాంసింగ్‌నాయక్,కాయితి జితేందర్‌రెడ్డి, మాజి జెడ్పీటిసి హరినాయక్, దాసరి శ్రీనివాస్‌యాదవ్, రియాజ్‌పాషా, కాసారపు శ్రీనివాస్, గోవింద్ రవి, మహేష్‌గౌడ్, ఉజ్జిని నరేందర్‌రావు,గుండ్లపల్లి నర్సింహారెడ్డి, దొంతం వెంకటనరసింహారెడ్డి,ఎరుకల వెంకటయ్యగౌడ్, శత్రజ్ఞ రాజు ,గోవిందుగిరి, సలీం,చెట్లపల్లి ప్రసాద్, అంగిరేకుల గోవర్ధన్, సిద్దిక్, గునబోయిన శ్రీశైలం,జంగిడి నర్సింహ,మాజి ఎంపిపి రవి,మాస బాస్కర్, ఎంపిటిసి సదానందం,బొల్లగోని జంగయ్య,రాములు, జుట్టు నర్సింహ, అశోక్, దాసరి రాజు, చందునాయక్,శ్రీరామదాసు,వెంకటాచారి, బైకని రాములు, చెట్టుపల్లి రాములు, ఈరటి మల్లేష్,గున్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వంగూరు రమేష్, మునుకుంట్ల శేఖర్ గౌడ్, ఫూల్ సింగ్,కేశగోని రవీందర్‌గౌడ్, ధరణికోట భాస్కర్, ఇమ్రాన్, రహీం,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# దరణీ రిజిస్ట్రేషన్ల కోసం రోజుల తరబడి పడిగాపులు

-రెండు రోజులుగా అందుబాటులో లేని తహసీల్దార్

-కార్యలయం నుంచి వెళ్లుతుంటే తహశీల్ధార్‌ను అడ్డుకున్న ప్రజలు

-ఉన్నతాధికారులతో సమావేశాలు ఉన్నాయని నిర్లక్ష్యపు సమాధానాలు

-తహశీల్ధార్ నిర్లక్ష్యపు ధోరణికారణంగా ఇబ్బందులు పడుతున్న రైతులు,ప్రజలు



**పెద్దఅడిశర్లపల్లి,జూలై19,ప్రభాతవార్త:**

పిఏపల్లి తహశీల్ధార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు కొరకు రోజుల తరబడి పడిగాపులు కాసిన రిజిస్ట్రేషన్లు కావడం లేదని మండలంలోని ప్రజలు,రైతులు చాలా ఇబ్బందులకు గురువుతున్నామని తమ ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు,గత రెండు రోజులుగా తహశీల్దార్ అందుబాటులో లేకపోవడంతో దాదాపు 15 రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి,రిజిస్ట్రేషన్ కొరకు ప్రజలు,వృద్ధులు,మహిళలు చిన్న పిల్లలతో దూర ప్రాంతాల నుండి వచ్చి రోజంతా కార్యాలయంలో తహశీల్ధార్ కోసం పడిగాపులు కాయాల్సి వస్తుంది,శుక్రవారం ఉదయం పది గంటలకు వచ్చిన తహశీల్దార్ రెండు రిజిస్ట్రేషన్లు పూర్తి చేసి మిగిలినవి వదిలివేసి అర్ధాంతరంగా వెళ్లుతున్న తహశీల్ధార్‌ను ప్రజలు అడ్డుకొన్ని ప్రశ్నించిడం జరిగింది, జిల్లా కలెక్టరేట్‌లో పని ఉందని ప్రజలతో నిర్లక్ష్యంగా సమాధానం చెప్పి వెళ్లిపోయినట్లు వారు తెలిపారు.ప్రతిరోజు ఉన్నతాధికారులతో సమావేశాలు ఉన్నాయని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు మండలంలో ప్రజలు,రైతులు తమ ఆవేదనలు వ్యక్తం చేసు_న్నారు,సాయంత్రం వరకు వస్తాడని ఎదురుచూసి రైతులు తిరిగి ఇంటికి వెళ్లిపోయారు,తహశీల్ధార్ లేని సమయంలో కార్యలయంలో వేరే అధికారులకు భాద్యతలు అప్పగించాలని ప్రజలు కోరుతున్నారు,ఉన్నాతాధికారులు స్పందించి సకాలంలో రిజిస్ట్రేషన్‌లు పూర్తి చేయాలని వారు కోరుతున్నారు, ఇట్టి విషయంపైన తహశీల్ధార్‌ను వివరణ కోరకు ఫోన్ చేయాగా వారు స ్పందించలేదు.

## రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం: ఉట్కూరి వేమన్ రెడ్డి



**కొండమల్లేపల్లి, జూలై 19 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీని ప్రకటించిన విధంగా ఏక కాలంలో రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండలాధ్యక్షులు వేమన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి వాగ్దానం నెరవేరుతుందని ఆదిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు పోతారని, రైతుల పక్షాన నిలిచే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ సలహాదారు యుగందర్ రెడ్డి, అందుగుల ముత్యాలు, బక్కలయ్య, వరికుప్పల శ్రీనివాస్, తోటపల్లి వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ లాలునాయక్, కుంభం శ్రీనివాస్ గౌడ్, మారయ్య, అందుగుల జానయ్య, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముడావత్ మంగ్యా నాయక్, పాక అనిల్, యేకుల సురేష్, బచ ్చనబోయిన అనిల్, ఉపేందర్‌రెడ్డి, తుకారం నాయక్, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూసల చాకలి(ఎంబీసీ)లకు ఇంటి స్థలాలు ఇవ్వాలని తహసీల్దార్‌కు వినతి

**పెద్దవూర, జూలై 19 ప్రభాతవార్త:** సమాజంలో అత్యంత వెనుకబడిన కులాలైన పూసల చాకలి కులస్తులకు వీకర్ సెక్షన్ కింద ఇంటి స్థలాలు మంజూరు చేయాలని పోతునూరు గ్రామస్తులు పెద్దవూర మండల తహసీల్దార్ సరోజకు వినతిపత్రం అందజేశారు. సర్వేనెంబర్ 298లో మా కుటుంబాలకు ఎకరం అరెకరం ఉన్నందున దాని పక్కనే ఉన్న ప్రభుత్వ భూమి 20గుంటల భూమిలో మా కుటుంబ సభ్యులకు ప్రతి ఒక్కకిరి వందగజాలు చొప్పున ఇల్లు నిర్మించుటకు స్థలాన్ని కెటాయించాలని వారు ఆ వినతి పత్రంలో కోరారు. పోతునూరు పాత ఊర్లో మా ఇండ్లు శిథిలావస్థలో ఉన్నందున మా కుటుంబంలో అందరికి వివాహం కావడం వలనే వేరు కాపురం పెట్టడం వలన చిన్నచిన్న పూరి గుడిసెలు వేసుకొని నివసిస్తున్న అవి కూడా కూలిపోయే దశలో ఉన్నందున మాకు అందుబాటులో ఉన్న స్థలంలో మాకు ఇంటి స్థలం కెటాయించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సర్వేనెంబర్‌లో గత ప్రభుత్వం హడావుడిగా కొంతమందికి ఇంటి స్థలాలు ఇచ్చినట్లుగా ప్రచారం జరుగుతున్నదున అపోహాలకు తావివ్వకుండా మా కుటుంబాలకు ఈ స్థలాన్ని కెటాయించాలని వారు తహసీల్దార్‌కు ఇచ్చిన విజ్ఞాపన పత్రంలో కోరారు. పూసల చాకలి ఎంబీసీ కులాల వారికి ఇంటి స్థలాల కెటాయించాలని ప్రభుత్వానికి పంపిస్తానని వారికి తహసీల్దార్ హామీ ఇచ్చారని వెంకటయ్య గోవర్ధన్ తెలిపారు. ఇంటి స్థలం కోరిన వారిలో ఎలిజాల యాదమ్మ, పొదిల నాగలక్ష్మి, వెంకటయ్య, శ్రీను, వెంకటరమణ, గోవర్ధన్, పెద్ద వెంకటయ్య, చిన్న వెంకటయ్య, శేఖర్, వెంకటేష్, యాదయ ్య, వెంకటయ్య, లక్ష్మి తదితర 25కుటుంబాల వారు దరఖాస్తు చేసుకున్నారు.

## హాస్పటల్, ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**మునగాల ప్రభాతవార్త:**



మునగాల మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలో విధులకు హాజరు గాని వైద్యాధికారి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజిస్టర్ పరిశీలించి విధుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని హెచ్చరించారు. నూతనంగా నిర్మాణంలో ఉన్నటువంటి హాస్పిటల్ భవనాన్ని పరిశీలించడం జరిగింది. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి హాజరు పట్టికను పరిశీలించారు. పాఠశాలలో తరగతి గదిలో బోధన పద్ధతి విధానాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వన మహోత్సవం

..ఎంపిడివో సుజాత



**చింతపల్లి,19జులై,ప్రభాతవార్త:** మండలంలోని వివిద గ్రామాల్లో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఎంపిడివో సుజాత తెలిపారు. మండల పరిధిలోని కుర్మేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండూరు పవన్ కుమార్‌తో కలిసి వన మహోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను బ్రతికించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.నాటిన మొక్క పెద్దదై రాబోయే తరాలకు ఉపయోగపడుతుందని అన్నారు.మండలంలోని వివిద గ్రామాల్లో ఆయా పంచాయతీ కార్యదర్శులు ,ప్రత్యేక అధికారులతో కలిసి వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాని ఎంపిడివో తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగిరేకుల శ్రీకాంత్,రాజేష్ కుమార్, ఇమ్రాన్, స్వామి, పంచాయతీ కార్యదర్శులు, బాలు, మురళిమోహన్, ఈసి సుమెర్, టిఏ రాజు, వెంకటయ్య, ,రైతులు పాల్గొన్నారు.

## కళాశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

**నార్కట్‌పల్లి, జులై 19 ప్రభాతవార్త** ఎన్నో సంవత్సరాలు పోరాటం చేయగా నార్కట్‌పల్లి మండల కేంద్రానికి ఇటీవలి ప్రభుత్వం ఇంటర్మీడియేట్ కళాశాలను మంజూరు చేసినప్పటికీ సొంత భవనం లేకపోవడంతో అద్దె భవనంలోనే కళాశాలను నిర్వహిస్తున్నారు.కాగా కళాశాల భవనం రోడ్డుకు దూరంగా ఉండి దారి తెలియక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తన సొంత ఖర్చు దాదాపు 6 వేల రూపాయలతో కళాశాల గోడలపై పేరును పెయింటింగ్ వేయించారు స్థానిక ఏబిఎన్ జర్నలిస్టు వెంకట్ రెడ్డి.వెంకట్‌రెడ్డి ఉదార స్వభావం పట్ల కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ ఇస్మాయిల్ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కళాశాలకు మొట్టమొదటి దాత అయిన వెంకట్‌రెడ్డిని అభినందించి ఆయనపై ప్రశంసలు కురిపించారు.ఈ విధంగానే ప్రతి ఒక్కరూ కళాశాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.స్థానిక విలేఖరులు శివశంకర్ వెంకట్ రెడ్డి ప్రయత్నాన్ని ప్రశంసించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి

## -25వేల మొక్కలు నాటేందుకు రైస్‌మిల్లర్స్ అంగీకారం-మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్‌అర్

మిర్యాలగూడ, జూలై 19 ప్రభాతవార్త

పరిసరాల పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్)అన్నారు. శుక్రవారం నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా స్థానిక రైస్‌మిల్లర్స్ అధ్వర్యంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిబోగవెల్లి వెంకటరవణచౌదరి(బాబి)అధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ సన్నాకమావేశంలో అయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల యాదాద్రిపవర్ ప్లాంట్ విడుదల చేసే కాలుష్యాన్ని తట్టుకునేందుకు మిల్లర్స్ అసో సియేషన్‌అధ్వర్యంలో 25వేల మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యత చేపట్టాలన్నారు. మిల్లర్లు ప్రతి మిల్లులో 200 నుండి 250 మొక్కలు నాటుతామంటూ అంగీకారం తెలిపారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా లక్ష మొక్కలను నాటి సంరక్షించేందుకు సంకల్పించినట్లు తెలిపారు.అదే విధంగా పట్టణంలోని అన్ని వార్డుల్లో, ఇండ్లలో పాఠశాల ప్రభుత్వ కార్యాలయాల మైదాన ప్రాంతంలో విధిగా మొక్కలు నాటే జియో ట్యాగింగ్ పద్ధతిలో వాటిని సంరక్షించాలన్నారు. స్వచ్ఛ పారిశుద్ధ్య కాలుష్య వ్యర్థ రహిత పట్టణంగా మిర్యాలగూడని తీర్చిదిద్దేందుకు వచ్చే నెల ఒకటి నుండి ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలన్నారు. అందుకోసం అగస్టు ఒకటి నుండి 15 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వ్యాపారులకు వినియోగదారులకు అవగాహన కల్పించాలన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అగస్టు 15న 10వేల మంది విద్యార్థులతో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు అయన తెలిపారు. అదే విధంగా స్థానిక ప్రాంతీయ అసుపత్రి అభివృద్ధికి దాతలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. ప్రజాభాగస్వామ్యంతో స్వచ్ఛందంగా చేపట్టే ఈ కార్యక్రమాల ద్వారా రాష్ట్రం యావత్ మిర్యాలగూడ నియోజకవర్గం వైపు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్డీఓ జి.శ్రీనివాస్‌రావు, తహశీల్దార్ హరిబాబు, మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు మాశెట్టిశ్రీనివాస్, చిల్లంచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఆశా వర్కర్లకు పరీక్ష విధానాన్ని రద్దు చేయాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:




సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ ఆశా వర్కర్స్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు మాట్లాడుతూ.. ఆశ వర్కర్లు ఏళ్ల తరబబడి గ్రామాలలో ప్రజలకు వైద్య సేవలు చేస్తున్నారని, ఆశ వర్కర్లకు పరీక్ష పెట్టే విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం నిర్ణయించాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి, పెండింగ్‌లో ఉన్న పారితోషకాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కసగోని లలిత, జిల్లా నాయకులు రంగ సంతోష, మండల అధ్యక్షురాలు జ్యోతి, నాయకులు చంద్రకళ, అనిత, శోభ, అరుణ, సుజాత, పావని, లక్ష్మి పాల్గొన్నారు.

# రైతులకు అందించే రుణాలకు నిధులు మంజూరు చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ జూలై 19 ప్రభాతవార్త




రైతులకు అందించే దీర్ఘకాలిక రుణాలను నెలల తరబడి కాకుండా త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని హుజూర్‌నగర్ పిఏసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్ కోరారు. శుక్రవారం నల్లగొండలో జరిగిన నల్లగొండ జిల్లా సహకార బ్యాంకు జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త స్వల్పకాలిక రుణాలకు నిధులు మంజూరు చేయాలని, హుజూర్‌నగర్ సంఘానికి నాబార్డ్ ద్వారా వచ్చే సబ్సిడీ రుణాలను అందించాలని, నూతన గోదాములు నిర్మించడానికి సహకరించాలని కోరినట్లు తెలిపారు. అనంతరం నూతనంగా పిఏసిఎస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నరేందర్‌ను జిల్లా బ్యాంకు చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి శాలువాతో సన్మానించారు.

# అరుదైన శస్త్ర చికిత్స

## - మహిళ కడుపులో ఉన్న 5 కిలోల కణితి తొలగింపు

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 19 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన విజయ అనే మహిళ గత కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతూ పట్టణంలోని సాయి బాబా థియేటర్ ఎదురుగా ఉన్న విష్ణు జనరల్ ల్యాప్రోస్కోపిక్ హాస్పటల్‌కు చికిత్స నిమిత్తం రాగా ఆమెకు డాక్టర్ అనంతు విష్ణువర్ధన్ గౌడ్ శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించి స్కానింగ్ చేయగా అండాశయం వద్ద 5 కిలోల కణితి ఉన్నట్లుగా గుర్తించారు. ఈ క్రమంలో సదరు మహిళకు ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స చేసి అండాశయం వద్ద ఉన్న 5 కిలోల కణితిని తొలగించారు. ఆమె ఆరోగ్య స్థితి బాగానే ఉన్నట్లుగా డాక్టర్ అనంతు విష్ణువర్ధన్ గౌడ్ తెలిపారు.



# పర్యావరణ హితమే వన మహోత్సవ లక్ష్యం

త్రిపురారం, జూలై 19 ప్రభాతవార్త



కాలుష్య నియంత్రణ వాతావరణ సమతుల్యతను కాపాడుతూ పర్యావరణహితం కోరే ప్రతి ఒక్కరూ వన మహోత్సవంమొక్కలు నాటి వాటిని సంరక్షించాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. ఉపాధి హామీ అధ్వర్యంలో చేపట్టి వన మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల ప్రత్యేకఅధికారిణి వందనపు శ్రీదేవి, ఇంచార్జి ఎంపిడిఓ విజయకుమారి, తహశీల్దార్ గాజుల ప్రమీలతో పాటు విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు పచ్చని తెలంగాణసాధన కొరకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని వ్యక్తిగతంగా దత్తత తీసుకొని సంరక్షించాలన్నారు. వన నర్సరీలద్వారా అందుబాటులో ఉన్న మొక్కలను గ్రామాల్లో ప్రతి ఇంటికి పంచాలన్నారు. అంతకు ముందు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిఓ కోడిరెక్క రాజేందర్, ఎపివో శ్యామల, పిఅర్ ఎఈ గార్లపాటివెంకట్‌రెడ్డి, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, ధనావత్ భాస్కర్‌నాయక్, ఎఎంసి మాజీ చైర్మన్లుమర్ల చంద్రారెడ్డి, బి.నరేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఫాక్స్ మాజీ చైర్మన్లుబుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మైలారుశెట్టి సైదయ్య, సోమయ్య, పిబి రవి తదితరులు పాల్గొన్నారు.

# వైటిపిఎస్, ప్రభుత్వ వైద్య కళాశాల, ఇతర ప్రభుత్వ పనులను త్వరగా పూర్తి చేయాలి

## -జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశం

ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూలై 19:



జిల్లాలో చేపట్టిన వైటిపిఎస్, ప్రభుత్వ వైద్య కళాశాల, అలాగే మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో ఎస్‌జిఎఫ్ కింద మంజూరైన పనులు, ఇతర ప్లాన్ల కింద మంజూరైన వివిధ రకాల ప్రభుత్వ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. ఈ పనుల పూర్తికి గాను, వంగమర్తి, గొట్టుముక్కల టీజీఎండిసి రీచుల నుండి ఎలాంటి అక్రమ రవాణాకు ఆస్కారం లేకుండా అవసరమైన ఇసుకను వెంటనే పంపించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇసుక ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా పోలీస్, రెవెన్యూ, మైనింగ్, టీజీఎండిసి శాఖల ద్వారా పూర్తిస్థాయిలో పర్యవేక్షించేందుకు ఆయన ఆదేశాలు జారీ చేశారు.

# రైతు రుణమాఫీకి సంబంధించి ఏమైనా మెసేజ్‌లు, ఏపీకే ఫైల్స్ వస్తే ఓపెన్ చేయవద్దు

## -జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూలై 19:



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మకమైన రైతు రుణమాఫీ కార్యక్రమం నేపథ్యంలో ఇదే అదునుగా చూసుకొని కొంతమంది సైబర్ నేరస్థులు వివిధ బ్యాంకుల లోగోస్ వాట్స్అప్ ప్రొఫైల్ పిక్స్ పెటట్టి రైతు ఋణమాఫీ అంటూ ఏపీకే ఫైల్స్ లాంటి లింకులను పంపుతున్నారని, రైతు ఋణమాఫీ అంటూ ఫోన్ కాల్ చేసి ఓటీపీలు అడిగి కూడా రైతుల అకౌంట్‌లో ఉన్న డబ్బులు ఖాళీ చేస్తున్నారని, కావున ఇలాంటి వాటిని నమ్మి మోసపోవద్దని, ఎలాంటి వ్యక్తి గత సమాచారాన్ని ఆనుమానితులకు తెలపకూడదని, ఇటువంటి సమాచారం సంబంధిత బ్యాంక్ వారిని సంప్రదించి తెలుసుకోగలరని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైనా ఇటువంటి సైబర్ నేరానికి గురి అయితే వెంటనే హెల్ప్ లైన్ నంబర్ 1930కి కాల్ చేయండని, లేదా ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో రిపోర్ట్ చేయడం, లేదా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో రిపోర్ట్ చేయగలరని అన్నారు.